జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 251 విశాఖపట్నం శుక్రవారం 28 మే 2021 8 పేజీలు వెల : 5.00

# 'అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య అందించడమే లక్ష్యం'



- 3 నుంచి 8 ఏళ్ల మధ్య ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- అందుకోసం టీచర్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలి
- ప్రీప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన
- లక్ష్యాలుగా సరికొత్త ఆలోచనలు
- దీంట్లో భాగంగానే ఫౌండేషన్ స్కూళ్లు
- సమావేశంలో సీఎం వైఎస్ జగన్

అమరావతి,మే 27, ప్రజాపాలన ప్రతినిధి: ప్రీప్రైమరీ ప్రైమరీ విద్యార్థులకు అత్యున్నత విద్యను అందించడంలో భాగంగా విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత, విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమీక్షా సమావేశంలో సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ..

**అదే మా తపన, అదే మా ఆరాటం**

"పిల్లల్లో 6 ఏళ్ల వయసులోపే 80 శాతం మేధో వికాసం చెందుతుంది. అందుకే ఈ ఆలోచన.. నిరుపేద విద్యార్థులకు కూడా అత్యుత్తమ ప్రమాణాలతో విద్య అందించాలని నా తపన, ఆరాటం. ఆ ఆలోచనల నుంచి పుట్టుకొచ్చినవే ఈ వైఎస్సార్ ప్రి ప్రైమరీ స్కూళ్లు.. ఫౌండేషన్ స్కూళ్లు. అన్ని వసతులతో విద్యార్థులకు మంచి చదువు అందించడమే లక్ష్యంగా మనబడి, నాడు%--%నేడు చేపట్టాము. కార్యక్రమంలో భాగంగా, స్కూళ్ల రూపురేఖలనే సమూలంగా మార్చేస్తున్నాము. అధికారులు ఇప్పుడు చేస్తున్న ప్రతిపాదనల వల్ల కాస్ట్ ఇంపార్ట్, ఎడ్యుకేషన్ ఇంపాక్ట్‌పై పరిశీలన చేయండి. ప్రతి మండలానికీ ఒక జూనియర్ కాలేజీ పెట్టాలనుకున్నాం. ఇది కాకుండా ప్రస్తుతం ఉన్న హైస్కూళ్లలో 11, 12 తరగతులను పెట్టడమా? లేక మండలానికి ఒక జూనియర్ కాలేజీని పెట్టాలా? అలాగే కొన్ని మండలాల్లో అవసరాల మేరకు 2 జూనియర్ కాలేజీలు పెట్టాలా? అన్నదానిపై పూర్తి స్థాయి పరిశీలన చేయండి. దీని తర్వాత తుది నిర్ణయం తీసుకుందాం. ఈ నిర్ణయం వల్ల 11, 12 తరగతులకు ప్రభుత్వ రంగంలోనే మంచి విద్య అందించే అవకాశం ఉంటుంది.

**పీపీ స్కూళ్లు–మ్యాపింగ్:** ఇక ఇప్పుడు ఏర్పాటు చేయదలచిన ఫౌండేషన్ స్కూళ్లు అన్నీ కూడా ఒక కిలోమీటర్ దూరం లోపల ఉండాలి. అలాగే అన్ని హైస్కూళ్లు (3 తరగతి నుంచి 10 లేదా 12వ తరగతి) 3 కిలోమీటర్ల దూరం లోపల ఉండాలి. వైఎస్సార్ ప్రిప్రైమరీ స్కూళ్లు పిల్లలకు చాలా దగ్గరగా అందుబాటులో ఉండాలి. ఆ విధంగా ఆ స్కూళ్ల మ్యాపింగ్ చేయాలి. టీచర్లలోని బోధనా సామర్థ్యాని మరింత వినియోగించుకునేలా తగిన హేతుబద్ధీకరణ చేపట్టాలి. తద్వారా పిల్లలకు ఇంకా అత్యుత్తమ విద్యను అందించవచ్చు.

## రూ.2,000 నోట్లకు 'శుభం' కార్డు?



న్యూఢిల్లీ,మే 27, ప్రజాపాలన ప్రతినిధి: పెద్ద నోట్ల రద్దు తర్వాత వచ్చిన మరో పెద్ద నోటు నెమ్మగా చలామణీ నుంచి తప్పుకోబోతోం!? రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేసి, అంతకన్నా పెద్ద నోటును తీసుకొచ్చారని చాలా విమర్శలు వచ్చాయి. కారణం తెలియదు కానీ రూ.2,000 నోట్లను దాదాపు రెండేళ్ళ నుంచి కొత్తగా ముద్రించడం మానేశారు. త్వరలోనే దీనిని చలామణీ నుంచి తప్పించడానికి కూడా సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోం. 2020–21 ఆర్థిక సంవత్సరంలో రూ.57,757 కోట్ల విలువైన రూ.2,000 నోట్లను చలామణీ నుంచి తప్పించినట్లు భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) గురువారం విడుదల చేసిన వార్షిక నివేకనుబట్టి తెలుస్తోం. 2019–20 ఆర్థిక సంవత్సరంలో చలామణీలో ఉన్న రూ.2,000 నోట్ల విలువ రూ.5,47,952 కోట్లు కాగా, 2020–21 ఆర్థిక సంవత్సరంలో వీటి విలువ రూ.4,90,195 కోట్లు అని వెల్లడైం. అంటే ఒక ఏడాలో రూ.57,757 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు చలామణీ నుంచి తప్పుకున్నాయని అర్థమవుతోం. అయితే ఈ నోట్లు చలామణీ నుంచి తప్పుకోవడానికి అసలు కారణాలేమిటో తెలియడం లేదు. మరోవైపు గత ఆర్థిక సంవత్సరంలో నగదు డిమాండ్‌ను తట్టుకునేందుకు రూ.500 నోట్ల ముద్రణను ఆర్బీఐ పెంచిం. ప్రస్తుతం చలామణీలో ఉన్న నోట్లలో రూ.500 నోట్ల వాటా 68.4 శాతం. ఇ గత ఏడాది 60.8 శాతంగా ఉండేది. రూ.2,000 నోట్లను అక్రమంగా దాచుకోవడం సులువుగా మారిందనే ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే పెద్ద నోట్ల రద్దు తర్వాత నగదు లభ్యతను మెరుగుపరచడంలో ఈ నోట్లు ఉపయోగపడినట్లు కొందరు చెప్తున్నారు.

## 'యాస్' తుపాను బాధిత రాష్ట్రాల్లో పర్యటించనున్న మోదీ




న్యూఢిల్లీ,మే 27, ప్రజాపాలన ప్రతినిధి: 'యాస్' తుపాను సృష్టించిన విలయాన్ని స్వయంగా తెలుసుకునేందుకు, పరిస్థితిని అంచనా వేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. తొలుత భువనేశ్వర్ చేరుకుని సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం బాధిత ప్రాంతాలైన బాలాసోర్, భద్రక్, పూర్బమేదినిపూర్‌లలో ఏరియల్ సర్వే జరుపుతారు. పశ్చిమబెంగాల్‌లో తుపాను విలయం, తాజా పరిస్థితిని కూడా ప్రధాని సమీక్షిస్తారు. తుపాను సృష్టించిన విలయం ప్రభావం కోటి మందిపై పడిందని, పెద్ద ఎత్తున ఇళ్లు దెబ్బతిన్నాయని, పంటనష్ట జరిగిందని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. కనీసం మూడు లక్ష ఇళ్లు, 134 కరకట్టలు దెబ్బతిన్నాయని చెప్పారు. కాగా, 128 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోవడం అక్కడి కుటుంబాలందరికీ ఏడుర్నోల రిలీఫ్‌ను ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ప్రకటించారు. రాబోయే 24 గంటల్లో అన్ని ప్రధాన రోడ్లు, 80 శాతం విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని చెప్పారు. తుపాను బాధిత ప్రాంతాల్లో ఆయన గురువారంనాడు ఏరియల్ సర్వే సైతం జరిపారు.

## ఆనందయ్య మందు పరిశోధన పురోగతి గురించి ఉపరాష్ట్రపతి ఆరా

### కేంద్ర మంద్రి కిరణ్ రిజిజు, ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ తో మాట్లాడిన ఉపరాష్ట్రపతి వీలైనంత త్వరగా పరిశోధన పూర్తి చేయాలని కేంద్ర మంత్రికి సూచన



న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి :నెల్లూరు జిల్లాకు చెందిన ఆనందయ్య మందుపై పరిశోధన పురోగతి గురించి ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు ఆరా తీశారు. ఈ ఉదయం కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి శ్రీ కిరణ్ రిజిజుకు ఫోన్ చేశారు. పరిశోధన పురోగతి గురించి గౌరవ ఉపరాష్ట్రపతికి వివరించిన కేంద్ర మంత్రి, భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రాలయ పరిధిలో ఉన్న సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్ (సీసీఆర్ఏఎస్) ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ఆయుష్ విభాగం వారి సహకారంతో (మిగతా 2లో..)

## హనుమ జన్మస్థలం: ఆధారాలు తప్పని నిరూపించలేకపోయారు



తిరుపతి,మే 27, ప్రజాపాలన ప్రతినిధి: హనుమంతుడి జన్మస్థలంపై సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. దీని మీద గురువారం టీటీడీ–హనుమద్ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ మధ్య చర్చలు జరిగినప్పటికి ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో మురళీధర శర్మ మాట్లాడుతూ.. "తిరుమలలోని జాపాలి తీర్థమే హనుమ జన్మస్థలం. ఇతిహాసాలు, చారిత్రక, శాసన ప్రమాణాల ఆధారంగా ఈ విషయాన్ని ప్రకటించాం. దీనిపై గోవిందానంద సరస్వతి అభ్యంతరం వ్యక్తం చేశారు. సన్యాసిగా ఉండి.. మాట్లాడకూడని పదాలతో లేఖ రాశారు" అని తెలిపారు. "టీటీడీ ఇచ్చిన ఆధారాలలో ఏ ఒక్కటి తప్పని నిరూపించలేకపోయారు. గోవిందానంద సరస్వతి ఆధారాలు లేకుండా ఇష్టానుసారం మాట్లాడారు. కుప్ప విశ్వనాథశర్మ మధ్యవర్తిగా శాస్త్ర చర్చ జరిగింది... గోవిందానంద స్వామి వితండవాదం చేస్తున్నారు" అన్నారు మురళీధర శర్మ.

# ఏపీలో టెన్త్ పరీక్షలు వాయిదా

తాడేపల్లి,మే 27, ప్రజాపాలన ప్రతినిధి: జూన్ 7న జరగాల్సిన టెన్త్ పరీక్షలను వాయిదా వేయాల్సిందిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారని విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. పరిస్థితులు అనుకూలించాక పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇంటర్ పరీక్షలపై కూడా నిర్ణయం తీసుకుంటామన్నారు. టెన్త్, ఇంటర్ పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి అన్నారు. "విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటున్నాం. ఇంటర్ పరీక్షలు నిర్వహించాలని కేంద్రం సంప్రదింపులు చేస్తోంది. జేఈఈ, నీట్ వంటి ఎంట్రెన్స్ టెస్టులకు మార్కులు అవసరం" అని ఆదిమూలపు అన్నారు.



మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, ఫూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

## 'అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య అందించడమే లక్ష్యం'

(మొదటి పేజీ తరువాయి)

కొత్త ప్రతిపాదనల అమలు వల్ల ఎలాంటి ప్రభావం ఉండబోతుందన్న దానిపై పూర్తిస్థాయిలో అధికారులు ఆలోచనలు చేసి.. తదుపరి సమీక్షలో నివేదించాలని సీఎం ఆదేశం. ఒకవేళ వాటిని అమలు చేయాల్సిన పక్షంలో ముందుగా 3, 4, 5 తరగతులను యూపీ స్కూళ్లకు, హైస్కూళ్లకు బదిలీ చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ ఖరారు అయిన తర్వాత ఫౌండేషన్ స్కూళ్లలో చేపట్టాల్సిన నాడు–నేడు కార్యక్రమాలపై కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలి.

**డిజిటల్ టీచింగ్:**

స్థానిక ప్రాథమిక పాఠశాలలో అంగన్ వాడీలు (పీపీ–1, పీపీ–2), 1, 2 తరగతుల ఫౌండేషన్ స్కూళ్ల ఏర్పాటు తర్వాత డిజిటల్ బోధన ప్రక్రియ (డిజిటల్ టీచింగ్)పై దృష్టి పెట్టండి. ఆ మేరకు డిజిటిల్ బోధనా పద్ధతులు (టీచింగ్ మెథడాలజీ) రూపొందించండి. మనం బ్లాక్ బోర్డు నుంచి గ్రీన్ బోర్డ్సకు మారాం. ఇక ముందు డిజిటిల్ బోర్డ్సకు వెళ్లే పరిస్థితి వస్తుంది. డిజిటల్ బోర్డుల డ్యూరబులిటీ (దీర్ఘకాలం పని సామర్థ్యం) ఉండేలా చూసుకోండి.మనం ఏర్పాటు చేసే పరికరం ఒక రోబస్ట్‌గా ఉండాలి. మరమ్మతులకు అవకాశం తక్కువగా ఉండే డివైజ్‌లను గుర్తించండి. ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని పరిశీలన చేయండి.ఎన్ని స్కూళ్లలో, ఎన్ని క్లాస్‌రూమ్‌లలో ఏర్పాటు చేయగలం? ఎంత వ్యయం అవుతుంది? అన్నవాటిని సమీక్షించాలి." అని పేర్కొన్నారు.

## ఆనందయ్య మందు పరిశోధన పురోగతి గురించి ఉపరాష్ట్రపతి ఆరా

(మొదటి పేజీ తరువాయి)

ఆనందయ్య మందును ఇప్పటికే వాడిన 500 మంది నుంచి వివరాలు సేకరించి, పరిశోధన జరుపుతున్నామని, వీలైనంత త్వరలోనే పరిశోధన పూర్తి చేసి నివేదికను సిద్ధం చేస్తామన్నారు. జనబాహుళ్యానికి చెందిన అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశం కాబట్టి, ఎటువంటి వివాదాలకు తావు లేకుండా అన్ని కోణాల నుంచి పరిశోధన చేయవలసి ఉంటుందని అందువల్ల కాస్త సమయం పడుతోందని తెలిపారు. విషయంపై రాజీ పడకుండా, వీలైనంత త్వరగా పరిశోధనను పూర్తి చేస్తామని ఉపరాష్ట్రపతికి కేంద్ర మంత్రి వివరించారు.అనంతరం ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ ప్రొ. బలరాం భార్గవ్ తోనూ ఉపరాష్ట్రపతి ఫోన్ ద్వారా మాట్లాడారు. ఈ మందు ఆయుష్ విభాగ పరిధిలోనిది గనుక, ఇప్పటికే ఆయుష్ వారి పరిశోధన ప్రారంభమై, కొనసాగుతున్న నేపథ్యంలో మళ్లీ అదనంగా ఐసీఎంఆర్ విచారణ అవసరం లేదని ఆయన ఉపరాష్ట్రపతికి తెలియజేశారు.

### వాస్తవికతకు అద్దంపట్టని కరోనా అధికారిక గణాంకాలు

న్యూయార్క్: భారత్ ప్రకటిస్తున్న కరోనా కేసులు, మరణాల గణాంకాల్లో వాస్తవమెంత? క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితులపై 'ది న్యూయార్క్ టైమ్స్'వార్తాపత్రిక సేకరించిన సమాచారంలో నివ్వెరపరిచే విషయాలు వెలుగుచూశాయి. ఇందుకోసం 12 మందికిపైగా నిపుణుల సహకారాన్ని తీసుకున్నారు. మూడు సీరో సర్వేల సమాచారం, గణాంకవేత్తల సూచనలు ప్రాతిపదికగా అంచనా నివేదికను రూపొందించారు. మే 24 నాటికి దేశంలో కరోనా కేసులు 2.69 కోట్లు, మరణాలు 3.07 లక్షలు ఉన్నాయని భారత ప్రభుత్వం చెబుతోంది. అధికారిక లెక్కల కంటే కరోనా కేసులు 26 రెట్లు ఎక్కువగా నమోదై ఉంటే 70.7 కోట్లకు, మరణాలు 42 లక్షలకు చేరి ఉండొచ్చని పేర్కొనడం గమనార్హం. గ్రామీణ ప్రాంతాల్లో చాలావరకు కొవిడ్ మరణాలు ఇళ్ల వద్దే సంభవించడం, కొవిడ్‌కు సంబంధించిన యంత్రాంగం పటిష్ఠంగా లేకపోవడం వల్ల అధికారిక కేసులు, వాస్తవిక గణాంకాల మధ్య భారీ వ్యత్యాసం ఏర్పడిందని నిపుణులు విశ్లేషించారు.

### ప్రభుత్వ ఆస్పత్రికి50వేల రూపాయలు మందులు అందజేత



కందుకూరు,ప్రజాపాలన ప్రతినిధి: ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి అలవల మాధవ రావు 50 వేల రూపాయల విలువైన మందులను కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదగా ఏరియా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ ఇంద్రాణికి అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మహీధర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసులు, అధికారుల సమిష్టి కృషి తోటి కరోనా కేసులు కొంతమేర తగ్గుముఖం పట్టాయని అన్నారు. తగ్గుముఖం పట్టాయనిఅలసత్వం వహిస్తే మళ్లీ కేసులు పెరిగే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. లాక్ డౌన్ జూన్ 7 వరకు కొనసాగుతుందని అన్నారు.లాక్ డౌన్ ప్రజలకు తాత్కాలికంగా ఇబ్బంది కలిగనా శాశ్వతంగా సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఇప్పటివరకు సుమారు 50 లక్షల రూపాయలు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కి దాతలు విరాళాలు అందజేశారని వారికి ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వ ఆస్పత్రిలో అలవల మాధవ రావు తండ్రి గారు కోవిడ్ తో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి డాక్టర్ల సహకారంతో చికిత్స తీసుకుని ఆరోగ్యంగా ఇంటికి తిరిగి వెళ్లిన సందర్భంగా వారి కుమారుడైన అలవల మాధవరావు 50వేల రూపాయలు మందులను ఆస్పత్రికి అందజేయడం మంచి కార్యక్రమం అని అన్నారు.

### నవాబుపేట గ్రామాన్ని పెనుగంచిప్రోలు పీహెచ్సి పరిధిలో చేర్చాలి




పెనుగంచిప్రోలు27మే(ప్రజాపాలన) పెనుగంచిప్రోలు మండలం లోని పదిహేను గ్రామాల్లో ఒకటేనా నవవా బుపేట గ్రామం మాత్రమే నందిగామ మండలం లోని లింగాలపాడు పీహెచ్సీ పరిధిలో కలదు, గ్రామంలోని ప్రజలు వైద్య అవసరాలకు చాలా ఇబ్బంది పడు తు న్నారు, ప్రస్తుతం ఉన్న కరోనా కష్టకాలంలో ఎవరికైనా కరోనా లక్షణాలు ఉన్న ఎడల కోవిడ్ – 19 నిర్ధారణ పరీక్షలకు, వ్యాక్సిన్ ప్రక్రియకు ప్రజలకు తీవ్రమైన అ సౌకర్యం ఉన్నది, నందిగామ మండలంలోని అని గ్రా మాలలో సేవల తదుపరి నవాబుపేట గ్రామాన్ని పరి గణలోనికి తీసుకుంటున్నారు,ప్రస్తుత పరిస్థితుల్లో గ్రా మంలో కరోనా వల్లన మరణాలు సంభవిస్తున్నాయి, అయినప్పటికీ కూడా లింగాలపాడు పీహెచ్సి వాళు ్ళ పట్టించుకోవడంలేదని, కావున అధికారులు ఇప్పటికై నా స్పందించి వ్యాధి నిర్ధారణ మరియు వ్యాక్సిన్ ప్రక్రి య వేగవంతం చేయుట కు నవాబుపేట గ్రామాన్ని పెనుగంచిప్రోలు పీహెచ్సి పరిధిలో చేర్చే విధంగా చర్య లు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# పక్కదారి పడుతున్న కోవిడ్ వ్యాక్సిన్..

**జి.కొండూరు లో ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో వ్యాక్సిన్... ప్రైవేట్ ఆసుపత్రిలోఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, పట్టించుకోని అధికారులు విచారణ జరపాలంటున్న ప్రజలు..**




జి.కొండూరు,మే 27, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణాజిల్లా జి.కొండూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న కోవిడ్ వ్యాక్సిన్ పక్కదారి పడుతుంది. ఇక్కడ పని చేస్తున్న ఆరోగ్యశాఖ అధికారిని తన కనుసన్నల్లో కోవిడ్ వ్యాక్షన్ ను ప్రజాప్రతినిధులకు, ప్రైవేటు ఆస్పత్రులకు సరఫరా చేస్తున్నట్లు పలువురు వాపోతున్నారు .స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే డాక్టర్ నేతల రాజు ఇటీవల వ్యాక్షన్ ను స్థానిక హాస్పటల్ నుండి దొడ్డిదారిన తీసుకెళ్లి విజయవాడలో కొంత మంది వ్యక్తుల కు ఎర్రకట్ట వద్ద నిబంధనల కు విరుద్ధముగా నగదు తీసుకుని టీకా వేసిన సంగతి తెలిసింది .ఈ విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించినది. ఇది జి.కొండూరు ప్రభుత్వ ఆసుపత్రి కి సంబంధించిన విషయం కావడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ ఉన్నతాధికారులు అజమాయిషీ లేక పోవటంతో కోవిడ్ వ్యాక్సన్ జి.కొండూరు మండల ప్రజలకు సక్రమముగా అండటంలేదు. మండలంలోని రాజకీయ నాయకులు తమ విజయవాడ, నూజివీడు, ఏలూరు,మంగళగిరి తదితర చోట్ల ఉన్న బంధువుల ను,మిత్రుల ను జి.కొండూరు కు రప్పించి వ్యాక్షన్ వేయించ్చినట్టు ప్రజలు ఆరోపిస్తున్నారు.ఏకంగా జి.కొండూరు కు చెందిన మాజీ ప్రతినిధి ఆసుపత్రిలో నే తిష్ఠ వేసి వైద్యులు ,సిబ్బంది విలువైన సమయాన్ని వృధా చేస్తున్నట్టు రోగులు బహిరంగంగా చెవులు కోరుకుంటున్నారు.ఇదే విధంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రాజకీయ నాయకులు కనుసన్నల్లోనే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి స్థానికేతరులకు వ్యాక్షన్ వేయించి నట్లు తెలిసింది.స్థానిక ఆసుపత్రి కి ఇప్పటి వరకు వైద్య, ఆరోగ్య శాఖ వారు ఎన్ని కోవిడ్ వ్యాక్షన్ లను మంజూరు చేశారు?ఎంత మందికి టీకాలు వేశారు?ఇంకా జి.కొండూరు మండలానికి ఎన్ని టీకాలు అవసరం?వ్యాక్షన్ పంపిణీ పారదర్శకంగా జరుగుతున్నాయి. స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందుకు పనిసేస్తున్నారు.వారికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న జీతాలు చాలటంలేదా? అంటూ ప్రజలు పలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అలాగే ఇటీవల కాలంలో జి.కొండూరు హై స్కూల్లో ఏర్పాటుచేసిన వ్యాక్షన్ ప్రక్రియ కూడా అస్తవ్యస్తంగా తయారైంది. స్థానిక హాస్పిటల్ నందు చేస్తున్న కోవిడ్ పరీక్షలు సిబ్బంది నైపుణ్యం లేని,తదితర వారి చేత చేయించటం వలన ప్రభుత్వం వారి లక్ష్యం నీరు కారే ప్రమాదం ఉంది.కృష్ణాజిల్లా ఉన్నతాధికారులు వైద్య, ఆరోగ్య శాఖాధికారులు జి.కొండూరు లోపక్కదారి పడుతున్న కోవిడ్ వ్యాక్షన్ పై విచారణ చేపట్టి ప్రజల కు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే అధికారులు ,సిబ్బందికి ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తూ అధిక మొత్తంలో వ్యాక్షన్ ను అక్కడ కు తీసుకెళ్లి అమాయక ప్రజల నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి .ఇకనైనా జిల్లా యంత్రాంగం కళ్ళు తెరిచి జి.కొండూరు లో పక్కదారి పడుతున్న కోవిడ్ సూది మందు ను మండల ప్రజలకు పారదర్శకంగా అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# జూమ్ యాప్ ద్వారా మహానాడు

**మహానాడు లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి పి ఎస్.కె మస్తాన్ షరీఫ్/వెన్న సీతారాం రెడ్డి**




బెల్లంకొండ,మే 27, ప్రజాపాలన ప్రతినిధి: తేదేపా నిర్వహిస్తున్న రెండు రోజుల పాటు జూమ్ యాప్ మహానాడు కార్యక్రమంలో బెల్లంకొండ మండలం లోని ప్రతి ఒక్క కార్యకర్తలు అభిమానులు ఈ యాప్ ద్వారా మహానాడులో పాల్గొనాలని జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పి ఎస్ కె మస్తాన్ షరీఫ్ మండల టిడిపి నాయకులు వెన్నసీతారామిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు కరోనా మహమ్మారి రాజకీయ పార్టీల పైన తీవ్ర ప్రభావం చూపుతుంది ఇతర పార్టీల సంగతి ఎలా ఉన్నా సిద్ధాంత నిబంధనతో క్రమం తప్పకుండా మహానాడు నిర్వహిస్తున్న టిడిపిని కరోనా ఇరకాటంలో పడేసింది అయితేనేమి సాంకేతిక పరిజ్ఞానం లో వాడుకోవడాన్ని దిట్ట అయిన చంద్రబాబు పరిస్థితుల దృష్ట్యా జూమ్ యాప్ ద్వారా మహానాడు నిర్వహించడం చర్చనీయంగా మారింది పూర్వ దినం జరుపుకుంటున్న మహానాడును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరుపుకోవడం పార్టీ అధినేత కే కాదు కార్యకర్తలకు అనుభవం దీంతో జూమ్ మహానాడు పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది మహానాడు ఈ పేరు వింటే చాలు టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తుంది నూతన ఉత్తేజం తునికి స లాడుతుంది కారణం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు గారి జన్మదినం అందుకే తెలుగుదేశం పార్టీకి మహానాడు అంటే ఓ పర్వదినం 1983 మే 27, 28 తేదీలలో విజయవాడ కేంద్రంగా ఎన్టీఆర్ సారథ్యంలో తొలి మహానాడు నా భూతో న భవిష్యత్ అను చందంగా జరిగింది ఆనాటినుంచి ప్రతి ఏటా మే చివరి వారంలో మహానాడు నిర్వహిస్తూ వస్తున్నారు ఎన్టీఆర్ హయాంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మహానాడులో ఆయన అధ్యక్షుడుగా ఎన్నికైనట్లు లాంఛనంగా ప్రకటిస్తారు అలాగే పోలిట్బ్యూరో పార్టీ రాష్ట్ర కమిటీ లో మార్పులు చేర్పులపై ప్రకటన ఉండేది చంద్రబాబు టిడిపి పగ్గాలు చేపట్టిన కా కేవలం ఆయన పదవిని మాత్రం ప్రకటించడం ఆనవాయితీగా వస్తుంది ఇదంతా రాష్ట్ర విభజనకు ముందుకు మాట ఇంకా రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు జాతీయ అధ్యక్షుడిగా రాష్ట్ర అధ్యక్షుడిగా కిమిడి కళా వెంకట్రావు ప్రస్తుతం కింజరపు అచ్చం నాయుడు తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా ఎల్.రమణ నియంమింతంలయన్యారం అంతేకాకుండా పార్టీ విధానాల లక్షణాలు సంస్థాగత ఇబ్బందులు భవిష్యత్కు మార్గదర్శకాలు తదితర అంశాలను మహానాడులో చర్చిస్తారు విషయం ఏమిటంటే నాటి నుంచి నేటి వరకు క్రమం తప్పకుండా మహానాడు నిర్వహిస్తున్నారు అన్న ఎన్టీఆర్ నుంచి నేటి దాకా టిడిపి నిర్వహించే ప్రతి మహానాడు ఒక ప్రత్యేకత ఉంటుంది రాష్ట్రంలో ఉన్న ఇతర రాజకీయ పార్టీలు ఏవి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించారు కేవలం పార్టీ కార్యకర్తల సమావేశాలు నాయకులు సమావేశాలు నిర్వహించి మామ అనిపిస్తాయి కానీ టిడిపి నిర్వహించే మహానాడు ఒక కుటుంబం కార్యక్రమంలో ఉంటుంది పార్టీలోని వివిధ స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమానికి పోటెట్టుత్తారు పార్టీ ఎన్నికల్లో గెలిచిన ఓడిన ఎన్ని ఇబ్బందులు ఉన్నా మహానాడు మాత్రం యధావిధిగా సాగిపోతూనే ఉంటుంది సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘోర పరాజయం నేపథ్యంలో మహానాడు నిర్వహించ లేకపోయింది సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి టిడిపిలో తీవ్ర నిరుత్సాహాన్ని మిగిల్చింది పలువురు టిడిపి నాయకులు పార్టీ కార్యక్రమంలో కనిపించడమే మానేశారు యాక్టివ్గా పనిచేసే నేతలు అధికార పక్షం పెట్టె కేసులతో సతమతం అవుతున్నారు ఈ నేపథ్యంలో ఈ ఏడు మహానాడు ఘనంగా నిర్వహించి పార్టీకి జీవ జీవోలు నింపాలని అధినేత చంద్రబాబు భావిస్తున్నారు అయితే తన ఒక్కడి చేస్తే దైవం మరొకటి చేసిందని కరోనా మహమ్మారి యేడాది మహానాడు నిర్వహణకు ఆటంకంగా మారింది లాక్ డౌన్ నిబంధనల ఈ నేపథ్యంలో సామూహిక సమావేశాలు నిర్వహించబడుతూ పాటించడం తప్పనిసరి కాబట్టి మోహన్బాబు నిర్వహించడం సాధ్యం కాని పరిస్థితి ఎదురవడంతో టిడిపి శ్రేణులకే కాదు నాయకత్వాన్ని కూడా నిరుత్సాహ పరిచింది ఈ తరుణంలోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని తనదైన శైలిలో వాడుకోవడంలో చంద్రబాబు దిట్ట అందుకే ఈసారి మహానాడుకు జూన్ యాప్ ద్వారా నిర్వహించాలని నిర్ణయించారు వేలాది మంది ఒకే చోట చేరి పార్టీ విషయాలు మాట్లాడుకొని కడుపు నిండా భోజనాలు చేసి పార్టీ విధానాలను స్థానిక విషయాలను చర్చించుకుంటూ పండగల ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్న వారికి ఈసారి ఆ వాతావరణం ఉండదు పరిస్థితుల కారణంగా పార్టీ అధ్యక్షులు ఎం ఎల్ ఏ లు ఎంపీలు మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు వివిధ స్థాయి నాయకులు కార్యకర్తలు దాదాపు 14 వేల ప్రతినిధులు జూమ్ యాప్ ద్వారా పాల్గొంటూ టీమ్ లో జూమ్ మహానాడు ఎలా ఉండబోతుందో నని టిడిపి శ్రేణులో చర్చనీయంగా సాంగ మారింది నేరుగా మహానాడు ను జరప లేక యాప్ ద్వారా జరుగుతుండటంతో కార్యకర్తలు చెప్పే విషయాలన్నీ నాయకులకు చేరుతాయో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి మరోవైపు అధికారంలో ఉన్న వైకాపా నుంచి ఎదురవుతున్న సవాళ్లు తిప్పి కొట్టడంతో పాటు వారి నుంచి ఎదురవుతున్న దాడులు నుంచి కార్యకర్తలను కాపాడుకోవడం వారిలో మనోధైర్యాన్ని నింపి మహానాడు వేదిక లక్ష్యంతో తెలుస్తుంది అదే సమయంలో వైకాపా వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడం వారి దౌర్జన్యలపై ప్రజల్లోకి తీసుకు పోవడం సోషల్ మీడియా కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్న దృష్టి జాగ్రత్తలపై దిశానిర్దేశం చేసే చాన్స్ ఉంది మొత్తం మీద టెక్నాలజీని వాడుకోని నిర్వహిస్తున్న జూమ్ మహానాడుని విజయవంతం చేయాలని జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పి ఎస్ కె మస్తాన్ షరీఫ్ బెల్లంకొండ మండల టిడిపి నాయకులు వెన్న సీతారామిరెడ్డి మరి టిడిపి గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాది మంది జూమ్ యాప్ ద్వారా మహానాడుని తిలకించి పార్టీ అధిష్టానం చెప్పినవన్నీ అమలు చేయాలని వారు కోరారు.

### ఉపాధి హా మీ పథకాన్ని క్రింద పనిని కొన్ని రోజులపా టు పూర్తిగా ఆపేయాలి:తొట్టెంపూడి మురళి



పెనుగంచిప్రోలు27మే(ప్రజాపాలన) పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామంలో కరోనా విలయ తాండవం చేస్తుంది, గ్రామంలో అధికారికంగా 20 పాజిటివ్ కేసులు ఉన్నాయని,అనధికారికంగా దాదా పుగా 60 పాజిటివ్ కేసులు వరకు ఉన్నాయని, ఇలా పాజిటివ్ వచ్చిన వాళ్లు కూడా గ్రామంలో తిరుగుతు న్నారని, అదేవిధంగా గ్రామంలోని ఉపాధి హామీ పథ కం క్రింద పనికి కూడా వెళ్తున్నారు,ఇలా ఉపాధి హామీ పథకం కింద పని కి వెళ్ళటం వలన కరోనా వైరస్ వ్యాప్తి ఎక్కువ గా చెందుతుంది, అసలు పూటగడవ ని లేదా వెనుకబడిన తరగతుల గ్రూపుల వారికి ఉపా ధి హామీ పని కల్పించి, మిగతా వారికి పని ఆపితే బా గుంటుందని, ఎందుకంటే చాలామంది ఆస్తిపాస్తులు ఉన్న వారు కూడా ఈ ఉపాధి హామీ పనులకు వస్తు న్నారని, ఈ కరోనా కష్టకాలంలో వెనుకబడిన తరగ తుల వారికి మాత్రమే ఉపాధి హామీ పథకం క్రింద పని కల్పించాలని మిగతా గ్రూప్ ల వారందరికీ పని ఆపి వేయాలి,ఉదయం ఏడు గంటలకు పనికి వెళ్తే, అర్ధగం టలో పని చేసుకొని, గుంపులుగా కూర్చొని ఉంటు న్నారని,ఇలా కూర్చోబెట్టడం వల్ల వైరస్ వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువ గా ఉన్నది కావున మండల అధికా రులు,గ్రామ అధికారులు దీన్ని గమనించి ఉపాధి హా మీ పథకాన్ని క్రింద పనిని కొన్ని రోజులపాటు పూర్తిగా ఆపేయాలని అనిగండ్లపాడు గ్రామానికి చెందిన తెలు గుదేశం పార్టీ మరియు రైతు నాయకులు తొట్టెంపూడి మురళి డిమాండ్ చేశారు.

### జగ్గయ్యపేట కోవిడ్ కేర్ సెంటర్ కు ఆక్సిజన్ కాన్సటే టర్లు అందజేత




జగ్గయ్యపేట27మే(ప్రజాపాలన)జగ్గయ్యపేట పట్టణం లోని బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో 100 పడకలతో ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెంట ర్ కు లెప్రా సొసైటీ అండ్ డెమోక్రసి పీపుల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 4 ఆక్సిజన్ కాన్సటేటర్లను రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామి నేని ఉదయభాను చేతుల మీదగాఅందజేత

### జగ్గయ్యపేట కోవిడ్ కేర్ సెంటర్ ను పరిశీలించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట27మే(ప్రజాపాలన)జగ్గయ్యపేట పట్టణం లోని బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశా ల లో 100 పడకలతో ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెం టర్ ను గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ము ఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిఆదేశాల మేరకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో కరోనా వైరస్ నివార ణ చర్యలలో భాగంగా గురుకుల పాఠశాలలో 100 ప డకలతో ఐసోలేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జ రిగిందని తెలిపారు. కోవిడ్ సెంటర్ లో చికిత్స పొందు తున్న కోవిడ్ బాధితులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

## కర్ఫ్యూ ఉల్లంఘించిన వారి వాహనాలు సీజ్



ఒంగోలు, మే 27(ప్రజాపాలన ప్రతినిధి ):కర్ఫ్యూ ఉల్లంఘించిన వారికి తగిన విధంగా గుణపాఠం చెబుతున్నారు ప్రకాశం పోలీసులు. ఎన్ని నిబంధనలు విధించినా, ఎంత కట్టడిచేసినా ఏదోవిధంగా వాహనదారులు రోడ్లపైకి వచ్చి విచ్చలవిడిగా సంచరించడం అలవాటుగా మారింది. కరోనాను కట్టడి చేయడం ఇబ్బంది ఎదురుకుంటున్న పోలీసు అధికారులకు, విచ్చలవిడిగా రోడ్ల వెంట తిరిగే జులాయిల వ్యవహారం తలనొప్పిగా మారింది. నియమాలు పాటించని వారి వాహనాలను సీజ్ చేసే ప్రత్యేక కార్యక్రమం ప్రకాశం పోలీసులు చేపట్టారు. కరోనావైరస్ వ్యాప్తి దృష్ట్యా, కర్ఫ్యూ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారుల సీజ్ చేసి,వాహనాల యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కర్ఫ్యూ అమలులో భాగంగా ప్రభుత్వం అనుమతించిన సంస్థలు తప్ప మిగిలిన వారు అందరూ మధ్యాహ్నం 12 నుండి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు షాపులు మూసివేయాలని, ఈ సమయంలో కర్ఫ్యూ అమలులో ఉంటుందని వెల్లడిస్తున్నారు. ప్రజలు ఎవరయినా సరైన కారణం లేకుండా బయట తిరిగితే కేసు నమోదు చేయటం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రాముఖ్యతను గుర్తించి ప్రజలందరూ ఇంట్లోనే ఉంటే మిమ్ములను మీరు కాపాడుకున్నవారౌతారని సూచిస్తున్నారు. చుట్టు ప్రక్కల వారిని కూడా కాపాడిన వాళ్ళు అవుతారని తెలియజేస్తున్నారు . కర్ఫ్యూ చాలా పకడ్బందీగా అమలు జరుగుతుందని, అనవసరంగా బయట తిరిగేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేదలేదని, అలాంటి వారి వాహనాలు సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## ప్రజారోగ్యమే హెల్త్ సెంటర్ లక్ష్యం



గిద్దలూరు, మే 27(ప్రజాపాలన ప్రతినిధి ):ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నా రాంబాబు చెప్పారు. గురువారం ఉదయం గిద్దలూరు లో నూతనంగా మంజూరైన రెండు వైస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్ భవనాలకు ఆయన శంకుస్థాపన చేశారు. జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన గిద్దలూరు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకట సుబ్బయ్య , వైస్ చైర్మన్ ఆర్ డి రామకృష్ణ ,తాటిచర్ల మాజీ సర్పంచ్ బాదం వేణు గోపాల్ , వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనదారులకు సిఐ శ్రీరామ్ కౌన్సిలింగ్



కందుకూరు, మే 27(ప్రజాపాలన ప్రతినిధి ):కందుకూరు నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన వి. శ్రీరామ్ కరోనా కట్టిడి కోసం కృషి చేస్తున్నారు. గురువారం ఆయన రోడ్ల మీద తిరిగే పోకిరీలను ఆపి కౌన్సిలింగ్ చేశారు. అనవసరంగా వాహనాలు వేసుకొని వీధులవెంట తిరిగితే తగుచర్యలు తీసుకుంటామని తొలి హెచ్చరిక చేశారు. కరోనా ఉధృతి కారణంగా ప్రాణాపాయం కొనితెచ్చుకోవద్దని హెచ్చరించారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో వీధులు వెంట తిరిగే వారిని ఆపి కౌన్సిలింగ్ చేశారు.

## జూన్ నెలలో విశేష ఉత్సవాలు

తిరుమల, మే 27(ప్రజాపాలన ప్రతినిధి ):తిరుమల శ్రీవారి ఆలయంలో జూన్ నెలలో జరుగనున్న విశేష ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి.నరసింహ జయంతి నుండి 10వ రోజైన జూన్ 3న ఉత్తర మాడ వీధిలోని రాతి మండపంలో శ్రీ మలయప్పస్వామివారికి ఆస్థానం జూన్ 4న శ్రీ బేడి ఆంజనేయస్వామివారి ఆలయం, 7వ మైలు శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామివారి విగ్రహం వద్ద హనుమజ్జయంతి వేడుకలు జరుగుతాయి. జూన్ 6న మతత్రయ ఏకాదశి.జూన్ 12న శ్రీ పెరియాళ్వార్ల ఉత్సవారంభం.జూన్ 15న మిథున సంక్రమణం.జూన్ 20న ప్రత్యేక సహస్రకలశాభిషేకం.జూన్ 21న మతత్రయ ఏకాదశి, శ్రీ పెరియాళ్వార్ల శాత్తుమొర.జూన్ 22 నుండి 24వ తేదీ వరకు శ్రీవారి జ్యేష్ఠాభిషేకం.జూన్ 24న ఏరువాక పూర్ణిమ విశేష పూజలుంటాయి.

## టెన్త్‌పరీక్షలపై హైకోర్టు విచారణ

ఒంగోలు, మే 27(ప్రజాపాలన ప్రతినిధి ):ఆంధ్రప్రదేశ్ లో పదవతరగతి పరీక్షలపై హైకోర్టు గురువారం విచారణ జరిపింది. టీచర్లకు వ్యాక్సిన్ పూర్తయ్యాకే పరీక్షలు నిర్వహించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టింది. టెన్త్ పరీక్షలను వాయిదా వేసినట్లు ఏపీ ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. లిఖిత పూర్వకంగా తెలపాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ జూన్ 18కి హైకోర్టు వాయిదా వేసింది. కాగా, టెన్త్ పరీక్షలు వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. జులైలో మరోసారి సమీక్షించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

# తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ వలన తల్లిదండ్రులు ఇరువురినీ కోల్పోయిన చిన్నారులకు భరోసాగా ఉండేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు లోబడి ఉన్నవారిని గుర్తించి అండగా నిలవాలని జిల్లా కలెక్టరు ఏ.యండి . ఇంతియాజ్ తెలిపారు . బుధవారం స్థానిక కలెక్టరు క్యాంపు కార్యాలయం నుంచి విజయవాడ , నూజివీడు , గుడివాడ డివిజన్ అధికారులు , సంబంధిత తహశీల్దార్లతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో కలెక్టరు ఇంతియాజ్ మాట్లాడుతూ ఐసిడియస్ ప్రాజెక్టు డైరెక్టరు ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు జిల్లాలో ఏడుగురు పిల్లలు కరోనా నేపథ్యంలో తల్లిదండ్రులు ఇరువురునూ కోల్పోవడం దురదృష్టకరం అన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.యస్ . జగన్మోహన రెడ్డి గారి ఔదార్యంతో అటువంటి పిల్లలను గుర్తించి వారి ఖాతాలో రూ . 10 లక్షలు ఆర్థిక చేయూతను అందించాలని నిర్ణయించడం జరిగిందన్నారు . ఇందుకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేస్తూ ఈనెల 19 న ఉత్తర్వులను ఇచ్చారన్నారు . జిల్లాలోని బాపులపాడు మండలంలో ఇద్దరు , జగ్గయ్యపేటలో ఇద్దరు , ఉంగుటూరు , గుడివాడ , కంకిపాడు మండలాల్లో ఒక్కొక్కరు తల్లిదండ్రులు ఇరువురునూ కోల్పోయిన పిల్లలు ఉన్నారన్నారు . ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల్లో ఒకే కుటుంబంలో తల్లిదండ్రులు కోల్పోయిన ఇద్దరు పిల్లలు ఉంటే ఇరువురుకూ రూ . 10 లక్షల చొప్పున సహాయాన్ని ప్రభుత్వం ఇస్తుందని కలెక్టరు తెలిపారు . సంబంధిత బాండను పిల్లలకు అందించడం జరుగుతుందన్నారు . ఈ మొత్తాన్ని 25 సంవత్సరాలు వచ్చేవరకూ కలెక్టరు ఆధ్వర్యంలో జాతీయ బ్యాంకు ఖాతాలో పిల్లల పేరుమీద వేసి వాటి పై వచ్చే వడ్డీని నెలకొకసారి గానీ , మూడు నెలలకొకసారిగానీ తీసుకునే అవకాశం ఉందన్నారు . ధరఖాస్తు చేసుకునే సమయానికి 18 సంవత్సరాల్లోపూ వయస్సుగల పిల్లలకు వర్తించే ఈ పథకం తెల్ల రేషన్ కార్డు ( పిడియస్ కార్డు ) కలిగి , నిరు పేదలకు వర్తింపచేయడం జరుగుతుందన్నారు . ఇంతకుముందే తల్లిదండ్రుల్లో ఒకరిని కోల్పోయి ఇప్పుడు కోవిడ్ వలన మృతిచెందిన వారి పిల్లలకు కూడా వర్తింపచేయడం జరుగుతుందన్నారు . ప్రభుత్వం ద్వారా ఇతర ఇన్సూరెన్స్ ప్రయోజనం పొందని వారు అర్హులు . ఐసిడియస్ పిడి సంబంధించిని ధరఖాస్తులను పూర్తిగా పరిశీలన చేసి జిల్లా స్థాయి కమిటీకి సిఫార్స్ చేసి ఆమోదం పొందాలన్నారు . అర్హులను గుర్తించేందుకు జిల్లా స్థాయిలో కలెక్టరు ఛైర్మన్ గా , మెంబరు కన్వీనర్ గా ఐసిడియస్ పిడి , కమిటీలో సభ్యులుగా డియంహెచ్ ఓ ఉంటారన్నారు . ఈటెలికాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టరు విజయవాడ హెచ్.యం. ధ్యానచంద్ర , నూజివీడు సబ్ కలెక్టరు ప్రతిష్టామం గైన్ , గుడివాడ ఆర్డీఓ , ఐసిడియస్ పిడి , డియం హెచ్ ఓ డా . యం . సుహాసిని , ఉంగుటూరు , బాపులపాడు , గూడూరు , కంకిపాడు మండలాల తహశీల్దార్లు , తదితరులు పాల్గొన్నారు

# మాయలేడీ అరెస్ట్

**సూర్యారావుపేటలో నిందితురాలు రమాదేవిని అదుపులోకి తీసుకున్న పెనమలూరు పోలీసులు**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ప్రభుత్వ ఉద్యోగాలు.. రియల్ ఎస్టేట్ వ్యాపారం పెళ్లి సంబంధాల పేరిట పలువురిని మోసగించి రూ.80 లక్షలకు పైగా సొమ్మును కాజేసి మూడు నెలలుగా పరారీలో ఉన్న మాయలేడి కొప్పుల రమాదేవిని పెనమలూరు పోలీసులు అరెస్టు చేశారు. మాయలేడి మాయలపై కొన్ని పత్రికాలో ప్రచురితమైన నేపథ్యంలో పోలీసు కమిషనర్ ఆమె ఆచూకీని కనిపెట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే హైదరాబాద్‌లో రమాదేవి తలదాచుకున్నారన్న సమాచారం మేరకు ఆమె కదలికలపై పెనమలూరు పోలీసులు నిఘా పెట్టారు. మంగళవారం రాత్రి హైదరాబాద్ నుంచి నగరానికి చేరుకున్న నిందితురాలు బుధవారం ఉదయం కోర్టులో లొంగిపోవాలని నిర్ణయించుకుని, ఆ మేరకు ఏర్పాట్లు చేసుకుంది. అయితే సూర్యారావుపేటలోని ఓ ప్రాంతంలో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**తల్లి, కుమారుడు, కుమార్తె కలిసి**

గతంలో తనతో కలిసి రియల్ఎస్టేట్ వ్యాపారం చేసిన కానూరుకు చెందిన ఒక మహిళ కుమారుడు, కుమార్తెకు హైకోర్టు, నీటిపారుదల శాఖలో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి రూ. 19.90 లక్షలు కాజేసింది. ఈ ఘటనలో రమాదేవికి ఆమె కుమారుడు నాని, కుమార్తె దివ్యశ్రీలు సహకారం అందించారు. అనంతరం ముగ్గురు కలిసి నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్ కాపీని ఇచ్చారు. తర్వాత విచారణలో ఆ ఆర్డరు కాపీలు నకిలీవని తేలడంతో బాధితురాలు తాను మోసపోయినట్లు గ్రహించి ఈ ఏడాది ఫిబ్రవరి 2న పెనమలూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు రమాదేవితోపాటు ఆమె కుమార్తె దివ్యశ్రీ, కుమారుడు నానిలపై కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి వారు పరారీలో ఉన్నారు. ఆమెను బుధవారం నాటకీయంగా పోలీసులు అరెస్టు చేసినా ఆమె కుమారుడు, కుమార్తె పరారీలోనే ఉన్నారు. నిందితురాలిని గురువారం కోర్టులో హాజరుపరచనున్నట్లు పెనమలూరు సీఐ ఎం.సత్యనారాయణ తెలిపారు.

## కోవిడ్ అవగాహనా ప్రచార వాహనాలను ప్రారంభించిన గన్నవరం పోలీసులు



గన్నవరం,మే 27, ప్రజాపాలన ప్రతినిధి: హెచ్ సి ఎల్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో నడపబడుతున్న కారిటాస్ ఇండియా నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు పోలీసువారి తో కలసి గన్నవరం మండలం లో కోవిడ్ అవగాహన ప్రచార వాహనాలను ప్రారంభించడం జరిగింది . సదరు వాహనాలను గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కోమాకుల శివాజీ, ఝుండా ఊపి ప్రారంభించారు. దీనిలో భాగంగా 5 వాహనాలకు అవగాహన సూత్రాలను తెలియజేసే ఫ్లెక్సీలను , కోవిడ్ బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సామాజిక దూరం మాస్క్ ధరించడం శానిటేషన్ వంటి ముఖ్యమైన కోవిడ్ నిర్మూలన సూత్రాల గురించి వాహనాలలో గల మైక్ ద్వారా అవగాహన కల్పిస్తూ మండలంలో తిరగడం జరుగుతుంది. త్వరలో లాక్ డౌన్ ముగుస్తుందని తదుపరి కార్యాచరణ పై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అయినప్పటికీ ప్రజలందరూ క్రమశిక్షణతో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని కరోనా పూర్తిగా రూపుమాపే వరకు ప్రతి ఒక్కరూ విధిగా సామాజిక దూరం పాటించడం ధరించడం శానిటేషన్ చేసుకోవటం మానకూడదు .అవసరం లేకుండా బయటకు రాకూడదు అని కేవలం జీవనభృతి కోసం అత్యవసర వైద్య పరమైన మరియు ఇతర అత్యవసర కార్యక్రమాలకు మాత్రమే బయటకు రావాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కారిటాస్ ఇండియా నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి కోనా తంబి గారు గన్నవరం ఎస్ ఐలు పురుషోత్తం, రమేష్ , పి ఎస్ ఐ రఘునాథ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రంట్ లైన్ వారియర్స్ కు అండగా సి. పి.ఎఫ్

### కంపెనీ:పిడిసిసి బ్యాంకు చైర్మన్,డాక్టర్ మాదాసి వెంకయ్య

కొండేపి,మే 27(ప్రజాపాలన ప్రతినిధి ):సింగరాయకొండ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన క్వారంటైన్ సెంటర్ నందు ఈరోజు సి. పి.ఎఫ్ %--% ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమములో భాగంగా హెచ్. ఆర్. మేనేజర్ విజయ్ కుమార్ సారధ్యం లో స్థానిక ఫ్రెండ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు సమన్వయంతో వైద్య సిబ్బందికి వ్యక్తిగత భద్రతా కిట్లు పంపిణీ చేశారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న వై.ఎస్.ఆర్.సి.పి కొండపి నియోజక వర్గ సమన్వయకర్త,జిల్లా పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య మాట్లాడుతూ ఇప్పుడున్న కరోనా విపత్తు సమయంలో వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో ఫీవర్ సర్వే , కరోనా బాధి తులను గుర్తించుట ,వారిని క్వారంటైన్ సెంటర్ కు వచ్చే విధంగా లేదా హెూం క్వారంటైన్ నందు ఉండేందుకు వారికి అవగాహన కల్పించే విషయంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారన్నారు. అదేవిధంగా క్వారంటైన్ సెంటర్ నందు పని చేస్తున్న వైద్య సిబ్బంది కరోనా బాదితులకు దగ్గరగా ఉండి పని చేస్తున్నారని అదే సమయంలో పి. పి. ఈ కిట్లు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.కొండపి నియోజక వర్గ పరిధిలో పని చేస్తున్న కార్పొరేషన్ కంపెనీల ప్రతినిధులు ఈ జాతీయ విపత్తు సమయంలో తమ వంతుగా సహకరించుటపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.కరోనా కేసులు తగ్గుముఖం పడుతు న్నాయని,కానీ ప్రజలు నిర్లక్ష్యం వహించకుండా వ్యక్తిగతంగా జాగ్రతలు తీసుకొని ముందుగా తనకుటుంబాన్ని, తరువాత సమాజంతో పాటు దేశాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. తదనంతరము వ్యక్తిగత భద్రతా కిట్టు ధరించి క్వారంటైన్ సెంటర్ నందు ఉన్న రోగులను స్వయంగా పరీక్షించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. హెచ్. ఆర్. మేనేజర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ తమ సి. పి.ఎఫ్ %--% ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చెన్నై నుండి విశాఖపట్నం వరకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అదే విధంగా ఈరోజు టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు కూడా వైద్య సిబ్బందికి పి.పి.ఈ కిట్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమములో సింగరాయకొండ మండల తహసిల్దార్ యు.ఉషారాణి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు,సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ .సంపత్ కుమార్, క్వారంటైన్ సెంటర్ ఇంచార్జ్ డాక్టర్లు ,సిఎస్ఆర్ ఇంచార్జ్ నరేష్,దినేష్,నవీన్ మరియు స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## కనిపించని సామాజిక దూరం.. పాటించని కరోనా నిబంధనలు



కంచికచర్లమే27ప్రజాపాలన:కంచికచర్లలో కరోనా మహమ్మారి విజృంభిస్తున్నా ప్రజలు మాత్రం జాగ్రత్తలు పాటించడం లేదు. దుకాణాలు, బ్యాంకుల వద్ద భౌతికదూరం పాటించడం లేదు. ఒకరి ప్రక్కన ఒకరు ని లబడుతున్నారు. కొందరు మాస్కులు సైతం ధరించడం లేదు.మండల కేంద్రమైన కంచికచర్ల లో ఎస్‌బిఐ బ్యాంకు వద్ద జనం బారులు తీరి ఉన్నారు.ఏ ఇద్దరి మధ్య భౌతికదూరం కనిపించలేదు.ఎస్‌బిఐ అనుబంధంగా ఉన్న ఖాతాదారుల సేవా కేంద్రం వద్ద పలువు రు డ్వాక్రా గ్రూపు మహిళలు తమ పొదుపు ఖాతాలో నగదు జమ చేసేందుకు వచ్చారు. వీరు కోవిడ్ నిబం ధనల్లో భాగంగా సమదూరం పాటించలేదు. అలాగే కొందరు మాస్కులు ధరించలేదు. ప్రాణాపాయం సం గతి తర్వాత ముందు పొదుపు ఖాతాలో నగదు జమ చేయాలి అనే ఉద్దేశంగా బ్యాంకుల వద్ద మూకుమ్మ డిగా బారులు తీరి ఉన్నారు. ఇలా అయితే కోవిడ్ నిబంధనలను ఎలా అమలు అవుతాయని కొందరు వాపోతున్నారు. ఇదే సమయంలో బ్యాంకు ఉద్యోగు లు సైతం ఖాతాదారుల జాగ్రత్త పట్ల నిర్లక్ష్యంగా ఉ న్నారు. ఎండ వేడిమి ఎక్కువగా ఉన్నప్పటికీ బారు లు తీరిన జనానికి ఎటువంటి సదుపాయాలు ఏర్పా టు చేయలేదు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ మే 27 ప్రజా పాలన: పట్టణంలోని వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు లబ్ధి దారులకు గురువారం పంపిణీ చేశారు.ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వై ద్యం భారం కాకూడదనే సదుద్దేశ్యంతోనే ముఖ్య మం త్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి సహా య నిధి ద్వారా ఆర్థిక సాయం అందించి ఆదుకుంటు న్నారని తెలిపారు ,వైద్యరంగంలో ముఖ్యమంత్రి జగ న్ మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులకు నాంది పలి కారని తెలిపారు.రెండు వేల పైగా జబ్బులకు వర్తించే లా ఆరోగ్యశ్రీ పథకంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని ,ముఖ్యంగా వైద్యం ఖర్చు వెయ్యి దాటితే పథకం వర్తింపు చేయడంతో పాటు ,ప్రపంచాన్ని కబళి స్తున్న కరోనా చికిత్సను కూడా ఆరోగ్య శ్రీ లో చేర్చి ,పే దలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని ,అదేవి ధం గా నేడు బ్లాక్ ఫంగస్ ను కూడా ఆరోగ్య శ్రీ లో చేర్చి ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్య మంత్రి వైయస్ జగన్ పరిపాలన స్పష్టం చేస్తుంద న్నా రు అదేవిధంగా ఈ రెండేళ్లలో నియోజకవర్గంలో ఆరు విడతలుగా 319 మంది లబ్ధిదారులకు రూ. 1,35,6 2,000 /- లను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేసినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో వైయ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 28, మే 2021

# బాధ్యులెవరు మోదీజీ?

తప్పులు చేసే పాలకులకు శిక్షలు పడే అవకాశం మన దేశంలో చాలా తక్కువ. అయినప్పటికీ కొందరు పాలకులు జరిగిన తప్పులకు నైతిక బాధ్యత వహించి స్వయం శిక్షలు విధించుకోవడం మన ప్రజాస్వామ్యంలో నెలకొన్న ఒక ఉత్తమ సంప్రదాయం. పాలనలో తప్పిదాల వల్ల ప్రజల ప్రయోజనాలు దెబ్బతిన్నప్పుడు పాలకులు స్వయం శిక్షలు విధించుకున్న ఉదంతాలు 70ఏళ్ల స్వతంత్ర భారతంలో చాలా ఉన్నాయి. అయితే, ప్రధాని నరేంద్ర మోదీకి అటువంటి పట్టింపులు లేవు. గోధ్రా ఉదంతం జరిగినపుడు గుజరాత్ ముఖ్యమంత్రి పీఠం నుంచి ఆయన వైదొలగలేదు. దేశ ప్రధాని అయిన తర్వాత తాను చేసిన పెద్దనోట్ల రద్దు వికటించినా ఆయనలో పశ్చాత్తాపం కలుగలేదు. దేశ రాజధాని శివార్లలో నెలల తరబడి అన్నదాతలు ఎండను, చలిని, వానను ఎదుర్కొంటూ దీక్ష చేస్తున్నా ఆయన మనసు కరుగలేదు. కానీ, ఈ నెల 21న వారణాసి నియోజకవర్గానికి చెందిన ఆరోగ్య కార్యకర్తలతో మాట్లాడుతూ మోదీ ఓ కన్నీటి చుక్క రాల్చారు. దేశంలో కరోనా కారణంగా మరణ మృదంగానికి చలించి ఆయన కంటి వెంట ఓ నీటిబొట్టు రాలి ఉండొచ్చు. అమెరికా పత్రిక 'న్యూయార్క్ టైమ్స్' మే 22 సంచికలో తన మొదటి పేజీలో కన్నీరు కారుస్తున్న ఓ మొసలి ఫోటో వేసి "భారత ప్రధాని కన్నీరు కార్చారు" అనే వ్యాఖ్య పెట్టింది. దీన్నిబట్టి మోదీ కన్నీటికి అంతర్జాతీయ మీడియా ఇచ్చిన విలువేమిటన్నది అర్థం చేసుకోవచ్చు. ఏరకంగా చూసినా రెండో దశ కరోనా విస్తృతికి మోదీయే కారణమని యావత్ ప్రపంచం ఆయనను వేలెత్తి చూపిస్తోంది.మే మొదటివారంలో ఒక వార్త దేశాన్ని కుదిపివేస్తూ విస్ఫోటనంలా బయటకొచ్చింది. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న ప్రతిష్టాత్మక సంస్థ 'సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ' (సీసీఎంబి) డైరెక్టర్ డాక్టర్ రాకేష్ మిశ్రా దేశంలో కరోనా సెకండ్ వేవ్ బీభత్సానికి కేంద్ర ప్రభుత్వం చూపిన నిర్లిప్తతే కారణం అని కుండబద్దలు కొట్టినట్లు స్పష్టం చేశారు. ప్రముఖ జర్నలిస్ట్ కరణ్ థాపర్ చేసిన ఇంటర్వ్యూలో డాక్టర్ రాకేష్ మిశ్రా కొన్ని దిగ్భ్రాంతికర అంశాలు వెల్లడించారు. మార్చి మొదటివారంలోనే కేంద్రానికి అందిన నివేదికలో– కరోనా సెకండ్ వేవ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడబోతోందని, ప్రమాదం దిశగా సాగుతున్నామన్న హెచ్చరికలు, ఆందోళనలు అందులో వ్యక్తం అయ్యాయని డా. మిశ్రా తెలియజేశారు.కరోనా రూపాంతరం చెందుతున్న దశలో దాని తీవ్రత, దాని వేరియంట్లు కలిగించే దుష్పరిణామాలపై అధ్యయనం చేసి ఎప్పటికప్పుడు నివేదికలు అందించేందుకు దేశంలోని ప్రసిద్ధ ప్రయోగశాలలతో ఓ కన్సార్టియంను కేంద్ర ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. నోడల్ ల్యాబ్‌గా ఎన్‌సిడిసి (నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్)ను నియమించింది. కన్సార్టియంగా ఏర్పడ్డ పది ప్రయోగశాలల నుంచి దాదాపు 20 మంది శాస్త్రజ్ఞులు రోజు విడిచి రోజు వర్చువల్‌గా సమావేశం అవుతూ?, తాము జరిపిన పరిశోధనలను, అధ్యయనాంశాలను చర్చించుకొని వాటిపై తయారు చేసిన నివేదికలను ఎన్‌సిడిసీకి, అక్కడి నుంచి కేంద్ర ఆరోగ్య శాఖకు పంపించారు. మార్చి మొదటి వారంలోనే శాస్త్రజ్ఞుల బృందం అందించిన నివేదికల్లో సెకండ్ వేవ్ ఉధృతిపై అప్రమత్తం చేసే హెచ్చరికలు ఉన్నాయి. ఈ నివేదికలు ప్రధానమంత్రి దాకా చేరి ఉంటాయనే భావించాలని డాక్టర్ రాకేష్ మిశ్రా తెలిపారు. రెండోదశ వ్యాప్తి త్వరితగతిన ఉంటుందని, మరణాల సంఖ్య అధికంగా ఉంటుందని కూడా ఈ నివేదికలో పేర్కొన్న వాస్తవాన్ని ఆయన ఇంటర్వ్యూలో వెల్లడించారు.దేశంలో ఎక్కడైనా ఏదైనా ఒక జరగరాని సంఘటన జరగ్గానే ప్రభుత్వాలు వాటి మీద ఓ కమిటీని నియమించి, అవి అందించే నివేదికలను మాత్రం మూలన పడేయడం మన రాజకీయ వ్యవస్థలో రివాజుగా వస్తోంది. అయితే కరోనా కారణంగా కోట్లాదిమంది ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్న దశలో కేంద్ర ప్రభుత్వం ఎంతో కీలకమైన ఈ నివేదికపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటి? పైగా, నివేదికలోని హెచ్చరికలకు విరుద్ధంగా దేశంలో ఎన్నికల సభలకు, ర్యాలీలకు, కుంభమేళా తదితర కార్యక్రమాలకు యథేచ్ఛగా అనుమతులివ్వడం ఏమిటి? కరోనా సెకండ్ వేవ్ ఉధృతికి సంబంధించి శాస్త్రజ్ఞులు చేసిన హెచ్చరికల్ని పరిగణనలోకి తీసుకొని తదనుగుణంగా అప్రమత్తం అయ్యుంటే పరిస్థితి భిన్నంగా ఉండేది. ముఖ్యంగా ఆక్సిజన్ నిల్వలను, రెమ్‌డెసివిర్ వంటి ఔషధాల్ని ముందుగానే సిద్ధపర్చుకొనే అవకాశం ఉండేది. రాష్ట్రాలను సమన్వయపరిచి కరోనా రెండో దశను దేశవ్యాప్తంగా మెరుగ్గా నియంత్రించగలిగే వీలుండేది. ఇందుకు భిన్నంగా కేంద్ర ప్రభుత్వం చూపిన నిష్క్రియాపరత్వం కారణంగా నేడు దేశం కనివినీ ఎరుగని దారుణ పరిస్థితిని ఎదుర్కొంటోంది. శాస్త్రజ్ఞుల సూచనలను పెడచెవిన పెట్టిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో దేశాన్ని చితిమంటల వైపు తోసింది. ?ఆశ్చర్యం ఏమంటే, సీసీఎంబి డైరెక్టర్ డాక్టర్ రాకేష్ మిశ్రా వెల్లడించిన వాస్తవాలపై కేంద్రంలో బాధ్యతాయుతమైన స్థానాలలో ఉన్న వారెవరూ ఇప్పటి వరకు నోరు మెదపలేదు. మౌనం అర్థాంగీకారం అంటారు. ఇప్పుడది అంగీకారం అని కూడా రూఢి అవుతున్నది. రాకేష్ మిశ్రా మాటలు నిజం కాదని అధికారంలో ఉన్నవారెవరైనా ఖండిస్తే, అప్పుడు అసలు నిజం ఏదో చెప్పాల్సి వస్తుంది. విపత్తుల నివారణ జాతీయ సంస్థకు అందిన నివేదిక బయట పెట్టాలని ఎవరైనా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే అప్పుడైనా కేంద్ర ప్రభుత్వ వైఫల్యం బయట పడుతుంది. కాబట్టే ప్రస్తుతం మౌనాన్ని ఆశ్రయించడమే ఉత్తమం అని కేంద్ర పెద్దలు భావించినట్లు ఉన్నారు.టీకా విషయంలో కేంద్రం ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ఏమీ లేకుండానే ప్రకటనలిచ్చి ప్రజల్ని నిరాశపర్చడం మరో ఘోరమైన తప్పిదం. 45 సంవత్సరాలు నిండిన వారికి రెండు దశల టీకా పూర్తికాక ముందే మే 1 నుంచి 18 సంవత్సరాలు దాటిన వారందరికీ టీకా ప్రక్రియను మొదలు పెడుతున్నట్లు ప్రకటించారు. అలాగే టీకా ధర విషయంలో వాటి ఉత్పత్తి సంస్థల మాటే చెల్లుబాటు అయింది. ప్రజలందరికీ టీకా ఉచితంగా అందించే నైతిక బాధ్యతను కేంద్రం విస్మరించింది. రాష్ట్రాలకు కోటాలు విధించింది. ప్రైవేటు సంస్థల నుంచి నేరుగా కొనుగోలు చేసుకోవచ్చునంది. కానీ, టీకాల లభ్యత ఎంతో అంచనా వేయలేకపోయింది. ఫలితంగానే మే 1 నుండి 18 సంవత్సరాలు దాటిన వారికి టీకా వేయడం సుదూర స్వప్నంగా మారింది. టీకాలపై ఇంత అస్పష్టత చోటు చేసుకోవడానికి కారకులెవరు? ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటాయి. దాపరికంతో ఏ ప్రభుత్వమూ ఎక్కువ కాలం పరిపాలించలేదు. ప్రధాని నరేంద్ర మోదీ ఎవరికీ సమాధానం చెప్పరు. అసలు ప్రశ్నలు ఎదుర్కొంటే కదా, సమాధానం చెప్పడానికి! పర్యవసానాలు ఎంత కఠినంగా ఉన్నా తను అనుకున్నది చేసే వ్యక్తి మోదీ. పెద్ద నోట్ల రద్దు, పార్టీలను చీల్చడం, పార్టీలను విలీనం చేసుకోవడం, ఏకపక్ష లాక్‌డౌన్, నవరత్న కంపెనీలలో పెట్టుబడుల ఉపసంహరణ, రైల్వేల ప్రైవేటీకరణ, ఎల్ఐసీ వాటాల విక్రయం, 370 ఆర్టికల్ రద్దు, సిఏఏ, ఎన్నార్సీ, రైతు చట్టాలు రూపకల్పన మొదలుకొని మోదీ తాను అనుకున్న విధానాలతో ముందుకెళ్లారు. తన ఆలోచనల్నే అమలు చేశారు. ఆ క్రమంలో ఆయన పాదాల కింద ప్రజాస్వామ్య విలువలు, ఉత్తమ సంప్రదాయాలు నలిగిపోయాయి. పొరపాట్లు జరిగితే వాటిని ఒప్పుకొనే నిజాయితీ ప్రధాని మోదీలో కన్పించదు. కరోనా విషయంలో ప్రదర్శించిన నిర్లక్ష్యానికి నైతిక బాధ్యత వహించేందుకు కేంద్ర ప్రభుత్వంలో ఎవరూ సిద్ధంగా లేరు. దేశంలో చోటుచేసుకొంటున్న అనర్థాలన్నింటికీ మూలకారణం దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీయే అంటూ కొన్ని రోజులు ప్రజలను మభ్యపెట్టాలని చూశారు. కానీ, ఏడేళ్లుగా స్వయంగా చేస్తున్న తప్పులకు కాంగ్రెస్ పార్టీని నిందించడం ఏమిటని ప్రజలు ప్రశ్నించటం మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో ఇపుడు బీజేపీ సోషల్ మీడియా కొత్త ప్రచారం మొదలు పెట్టింది. ప్రధాని మోదీ పాలనలో భారతదేశం గొప్ప ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకొంటున్నది కనుక, చైనావాడు దానిని భరించలేక కుట్రపూరితంగా కరోనా రెండో వేవ్‌ను సష్టించి భారత్ మీద వదిలారట! ఏం చెప్తే అది నమ్ముదామా? వాస్తవాలపై ప్రశ్నిద్దామా?

## శ్మశానాలే చెబుతున్నాయి

శ్మశానాలే చెబుతున్నాయి
మరణాల లెక్కలను
తారుమారు చేసి
తమ గొప్పలకు లోటు...ఆ
ప్రతిష్ఠకు చేటు రాకుండా
ఆత్మవంచన చేసుకుంటూ
మసిబూసి మారేడుకాయ
చూపిస్తూ మర్మగర్భమౌతున్న
ప్రభుత్వాలు ఒక్కసారి
శ్మశాన వాకిట నిలుచుంటే
ఆప్తులను కోల్పోయిన
కుటుంబాల ఆక్రందనలు
తెల్పుతాయి ఆ లెక్కలు!
ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొన్ని
ప్రాణవాయువు లేక కొన్ని
ప్రాణాయామం తెలీక కొన్ని
అయినవారు కాదన్నాక కొన్ని
అన్నీ కలిపి రోజుకి
గుట్టలు గుట్టలుగా శవాలు
వల్లకాటికి వస్తుంటే
ఒకడు మీనమేషాలు లెక్కిస్తే
మరొకడు మీసాలపై ఫిడేల్ వాయిస్తూ
ప్రజల దృష్టి మళ్లించడానికి
ప్రణాళికలు ఆలోచిస్తున్నాడు!
అందాక అందరినీ
సెంటిమెంట్ లో ముంచడానికి
భారత చరిత్ర మొత్తం
దైవాధీనమని చేతులెత్తేస్తున్నాడు!
పిల్లి మీద ఎలుక
ఎలుక మీద పిల్లి
రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు!
పౌరులందరూ జీవించే హక్కుకై
కనీస టీకాలు వేయించలేని
ప్రభుత్వాలు వున్నా...
ఊడినా ఒక్కటే కదా!
ఇటువంటి స్వార్థపు ప్రభుత్వాలకు
ఓ దండమెట్టి శవమే
వేగంగా సాగనంపేయ మంటోంది
ఓదార్చు ఒడిని చేర్చుకొనే...
చితిమంటలోకి !

...చి

# రాష్ట్రాభివృద్ధికి ఏది మార్గం?

కౌలు రైతులకు అన్యాయం

రాష్ట్రంలో దాదాపు 32 లక్షల మంది కౌలు రైతులుంటారని అంచనా. వారిలో సగం మందికి భూమి లేదు. అందులో లక్షన్నర మందికే రైతు భరోసా అందింది. పండించే కౌలు రైతుకు భరోసా ఇవ్వకుంటే వ్యవసాయం ఎలా అభివృద్ధి అవుతుంది? ఈ సంవత్సరం కూడా కౌలు రైతులకు ఆలస్యంగానే సహాయం అందిస్తారట. అందులోనూ బడ్జెట్లో భరోసా నిధులు పెరగనప్పుడు కౌలు రైతులకు మరోసారి మొండి చేయి ఎదురవుతుంది. వ్యవసాయ బడ్జెట్‌లో కౌలు సేద్యానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తే తప్ప కౌలురైతులకు న్యాయం జరగదు. అందుకోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయాలి.

రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాల అమలు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త వ్యవసాయ చట్టాలకు అనుగుణంగా మార్కెట్లో ప్రభుత్వం జోక్యం చేసుకోరాదన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కూడా ఉంది. రైతు ఉద్యమానికి ఒక వైపు మద్దతు తెలుపుతూ మరో వైపు వాటినే అమలు చేయడాన్ని ఏమనాలి? కేంద్రం రూపొందించిన విద్యా విధానానికి ఈ బడ్జెట్ మద్దతు ప్రకటించింది. విద్యుత్ చట్ట సవరణపై ఉలుకు లేదు. పైగా ఆ చట్టానికి అనుగుణంగా వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెడుతున్నారు. హర్షించాల్సిన విషయం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానం చేయడం.

కేంద్రంపై భ్రమలా? భయమా?

ఈ బడ్జెట్‌ను పూర్తిగా అప్పుల పైనా, కేంద్రం ఇచ్చే నిధుల పైనా ఆధారపడి రూపొందించారు. దివాళా తీసినవారే ఆస్తులు అమ్ముకుంటారు. మన ప్రభుత్వం కూడా ఆస్తులు అమ్మడానికి పథకం రూపొందించింది. కాని ఎవరి స్వంత ఆస్తులు కావు. ప్రజల ఆస్తి. దాన్ని అమ్మే హక్కు ప్రభుత్వాలకు లేదు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు అలా అమ్ముతుంటే వైయస్ఆర్ కాంగ్రెసు వ్యతిరేకించింది. అప్పులు గతం కన్నా పెరిగాయి. అప్పులైతే ప్రభుత్వం తెస్తుంది. కాని వాటిని తీర్చడానికి, వడ్డీల చెల్లింపులకు ప్రజలే బాధ్యత వహించాలి. ద్రవ్యలోటు జిడిపి లో మూడు నుండి 5 పాయింటు 5 శాతానికి పెరిగింది. కేంద్రం విధించిన పరిధిని కూడా ఇది దాటింది. అప్పులు తెచ్చుకోడానికి కేంద్రం షరతులు పెట్టి అనుమతించింది. పట్టణాల్లో చెత్త పన్ను, ఆస్తి పన్ను పెంచాలని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించాలని, పెద్ద పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలని షరతు విధించింది. దాన్నే జగన్‌మోహన్ రెడ్డిగారు తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్నారు. కేంద్రం తెచ్చిన ప్రజా వ్యతిరేక బిల్లులకు మద్దతునీయడమే కాదు బిజెపి చేసే తప్పులను కూడా బహిరంగంగా సమర్థిస్తున్నారు.

మీరు పూలు చల్లుతున్నంతకాలం వారు రాళ్లు వేస్తూనే ఉంటారు

దొంగే 'దొంగ..దొంగ...' అని అరచినట్లుగా ఉంది బిజెపి గోల. ఈ బడ్జెట్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర బిజెపి విభాగం నిరసనలకు పిలుపునిచ్చింది. దానిపై వైయస్ఆర్ కాంగ్రెసు ప్రతినిధి స్పందిస్తూ మేము మీపై పూలు చల్లుతుంటే మీరు మాపై రాళ్లు వేస్తారా అని వాపోయారు. ఈ మాట కేంద్ర ప్రభుత్వం, బిజెపి ల పట్ల వైయస్ఆర్ కాంగ్రెసు వైఖరికి అద్దం పడుతున్నది. రాష్ట్ర ప్రయోజనాలకు ద్రోహం చేసిన బిజెపి ఎడల రాష్ట్ర ప్రజానీకం ఆగ్రహంతో ఉంటే వీరు పూలు చల్లుతున్నారు. ప్రజాభిప్రాయానికి ఇచ్చే విలువ ఇంతేనా? అంతే కాదు. మన రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హెూదా, విభజన హామీల గురించి మాట మాత్రం ప్రస్తావించలేదు. ఈ డిమాండ్లు తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నం. వారికి ప్రతినిధిగా ఉండే రాష్ట్ర ప్రభుత్వ స్పందన అలా ఉంటే ప్రజలకు ఎలా మేలు జరుగుతుంది.

మన రాష్ట్రానికి రావాల్సిన కేంద్రం వాటా 4.31 శాతం నుండి 4.04 శాతానికి తగ్గింది. 2020తో పోలిస్తే 2021లో రూ. 9 వేల కోట్లు కోల్పోయాము. కేంద్ర బడ్జెట్ లోనూ మన రాష్ట్రానికి ఒక్క పథకమూ రాలేదు. హక్కుగా మనకు రావాల్సిన నిధుల కోసం కొట్లాడకుండా దేబిరిస్తుంటే బిజెపి వాళ్లు పరిహాసమాడుతున్నారు. ఇది రాష్ట్రానికి అవమానం కాదా? రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర సహాయం రావడం లేదని ముఖ్యమంత్రి ఉత్తరాలనేకం రాశారు. అంతవరకు మంచిదే. కాని వాటి సాధనకు ఎలాంటి ప్రయత్నమూ చేయలేదు. బిజెపి



దాన్ని కూడా సహించలేకపోతోంది. రాష్ట్రానికి ఇవ్వాల్సిన సహాయం ఇవ్వకుండా ముద్దాయిగా రాష్ట్ర ప్రజల బోనులో నిలబడ్డ బిజెపి రాష్ట్ర ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తోంది. కేంద్రం సహాయం చేస్తున్నా తెచ్చుకోవడం మీకు చేతకావడం లేదని ఆరోపిస్తోంది. దీనిపై ముఖ్యమంత్రి కానీ, వారి ప్రతినిధులు కానీ స్పందించలేదు. కారణం ఏమిటో వారే చెప్పాలి. మోడీ అంటే భయమా? భక్తా? ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఈ ఏడేళ్లలో ఏనాడూ మన రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన వాటా ఇవ్వలేదు. నిర్లక్ష్యం చేస్తూనే వస్తోంది. అయినా జగన్ గారికి కేంద్రంపై ఎక్కడ లేని భ్రమ ఎందుకు? ఎప్పుడూ మొండి చేయి చూపిస్తున్నా 'అదిగో ఇదిగో' వస్తుందంటూ ప్రజలను ఎందుకు తప్పుదారి పట్టిస్తున్నారు. రాని సహాయాన్ని చూపెట్టి బడ్జెట్లో నిధులు కేటాయించడం ఏమిటి? మబ్బుల్ని చూసి ఎవరో వెనకటికి ఒకరు చేతిలోని ముంత పగలగొట్టుకున్నాట్ట. అలా ఉంది రాష్ట్ర ప్రభుత్వ వైఖరి. ఆఖరికి ఆ నిధులు రాకపోతే ఖర్చులకు గాను తిరిగి ప్రజలపై భారం మోపాలి లేదా ఖర్చులపై కోత విధించాలి. కోత విధించాల్సి వస్తే మొదటి దెబ్బ సంక్షేమ పథకాల పైనే పడుతుంది. ఏ సంక్షేమ పథకాలైతే జగన్ అంటే ప్రజల్లో సానుకూలత సృష్టించాయో వాటినే ఫణంగా పెడితే వారి రాజకీయ భవిష్యత్తుకు కూడా మంగళం పాడాల్సిందే. అందుకే ఈ బడ్జెట్లో రాష్ట్ర ప్రజలకు న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిపై పునరాలోచించాలి. కేంద్రం నుండి రావాల్సిన నిధులను రాబట్టడానికి, ప్రజలపై భారాలు పడకుండా అదనపు రాయితీలు సాధించుకోడానికి కేంద్రంపై పోరాడటం మినహా మరో మార్గం లేదు. భయం, భ్రమలు వీడి ప్రజలను కూడగట్టి కేంద్రంపై ఆత్మాభిమాన పోరుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కావాలి.

కేరళ ప్రత్యామ్నాయం

కరోనాను ఎదుర్కోవడంలో కేరళ దేశానికే ఆదర్శంగా నిలిచింది. ప్రపంచంలో గుర్తింపు తెచ్చుకుంది. కేసులు ఎక్కువగా ఉన్నా ప్రతి ఒక్కరికీ వైద్యం ఉచితంగా అందించి మరణాలు తగ్గించగలిగింది. ముందు చూపుతో ఆక్సిజన్ కొరత లేకుండా చేసింది. ఏడాదిగా ప్రతి ఇంటికీ బియ్యం, పప్పులు, నూనె, చింతపండు, మిర్చితో సహా 16 రకాల వస్తువులతో ఉచిత రేషను కిట్ అందిస్తోంది. పంచాయితీ స్థాయిలో ఐసొలేషన్ సెంటర్లు పెట్టింది. దానికి అనుబంధంగా కమ్యూనిటీ కిచెన్లు నడుపుతోంది. దీన్నే పేరు ప్రస్తావించకుండా ప్రధాని మోడీ దేశమంతా అమలు చేయాలని కోరారు. ఇదే కాలంలో ప్రభుత్వ విద్య, వైద్య రంగాలను, సహకార వ్యవస్థను కేరళ ప్రభుత్వం పటిష్టపరిచింది. ఒక చిన్న రాష్ట్రం దీన్నెలా సాధించగలిగింది. కేరళ విజయానికి ఐదు కారణాలున్నాయి. ఒకటి: ప్రజలపై భారాలు వేయకుండా అంతర్గత నిధులు సమకూర్చుకోవడం, రెండు: రాజకీయ అవినీతి లేకుండా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చడం, మూడు: ప్రజలను భాగస్వాముల్ని చేయడం, నాలుగు: స్థానిక సంస్థలకు అధికారాలు, నిధులు ఇవ్వడం, ఐదు: రాష్ట్రం హక్కుల కోసం కేంద్రంపై రాజీ లేని పోరాటం చేయడం. ఇప్పుడు దేశానికి కావలసింది గుజరాత్ నమూనా కాదు. అది విఫలమైంది. కేరళ నమూనా కావాలి. ప్రజా సంక్షేమం కోరుకునే ఎవరైనా దీన్నుండి స్ఫూర్తి పొందాలి. మన పాలకులు పాఠం నేర్చుకోవాలి.

# ఎన్టీఆర్ ట్రస్టు కీలక నిర్ణయం

ఒంగోలు, మే 27(ప్రజాపాలన ప్రతినిధి ): కరోనా ఉద్ధృతితో ఆంధ్రప్రదేశ్ లో నెలకొన్న క్లిష్ట పరిస్థితుల్లో ఎన్టీఆర్ ట్రస్టు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో నాలుగు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది. రేపల్లె, పాలకొల్లు, కుప్పం, టెక్కలిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. హెరిటేజ్ సీఎస్ఆర్ ఫండ్స్ సహకారంతో ఈ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్టు ఆ ట్రస్టు తెలిపింది.

## కోవిడ్ నిబంధనలు బుట్ట దాఖలు



ఒంగోలు, మే 27(ప్రజాపాలన ప్రతినిధి ): ఒంగోలు ఆర్టీసీ అధికారులు కోవిడ్ నిబంధనలు బుట్టదాఖలు చేశారు. ప్రభుత్వం ఆదేశాలు ఒకవిధంగా ఉంటే ఒంగోలు అధికారులు వాటిని గోల్ మాల్ చేసి కరోనా వ్యాప్తి మరింత పెరిగే చర్యలకు బాధ్యులౌతున్నారు. ప్రభుత్వం 50శాతం సీట్లతో బస్సులు నడపాలని నిబంధన పెట్టింది. కానీ ఇక్కడి అధికారులకు అది చెవికెక్కలేదు. వాటిని అమలుచేసే యోచనలో వారు కన్పించడం లేదు. వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులను 100శాతం సీట్లను నింపి పంపిస్తున్నారు. ఇదేమిటని ప్రయాణీకులు ప్రశ్నిస్తే సగం సీట్లతో బస్సులు నడిపితే డీజిల్ ఖర్చులు కూడా రావని సెలవిస్తున్నారు. ఇష్టమైన వారే బస్సు ఎక్కండని చావు కబురు చల్లగా చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, లెక్కలేనితనం ప్రయాణీకులకు ప్రాణసంకటంగా మారింది. ప్రాణాలు పణంగా పెట్టి ప్రయాణం చేయాల్సి వస్తుందని ప్రయాణీకులు భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే కరోనా కాటుకు ఎందరు బలికావాల్సి వస్తుందో.

## కత్తి పోటుకు గురైన అన్న మృతి

కొమరోలు, మే 27(ప్రజాపాలన ప్రతినిధి ):ప్రకాశం జిల్లా కొమరోలు మండలం ఎర్రగుంటలో దారుణం జరిగింది. సొంత తమ్ముడి చేతిలో అన్న హతమయ్యాడు. మద్యం మత్తులో అన్నదమ్ములు ఘర్షణపడ్డారు. తమ్ముడు బాలసుబ్రమణ్యం అన్న గురుబ్రహ్మం పై కత్తితో దాడి చేశాడు. అన్న కు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం కర్నూల్ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురుబ్రహ్మం (30) మృతి చెందాడు.

## పాత్రికేయులకు నిత్యావసరాల పంపిణీ

కందుకూరు, మే 27(ప్రజాపాలన ప్రతినిధి ): కరోనా లాక్డౌన్ సమయంలో ప్రజలకు వార్తలు అందించే క్రమంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ గా పాత్రికేయులు అనునిత్యం ప్రజల లో ఉంటూ తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా నిరంతరం శ్రమిస్తున్న వారికి కందుకూరు వైయస్సార్ సిపి నాయకులు దారం మాల్యాద్రి, హుడ్ ల్యాండ్ హొటల్ యజమాని కృష్ణ,మొగిలి వెంకటేశ్వర్లు వీరందరి సహకారంతో ఒక లక్షా 50 వేల రూపాయల విలువైన బియ్యం, నిత్యావసర సరుకులు కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మహీధర్ రెడ్డి మాట్లాడుతూ కరోనా రెండవ దశ విజృంభిస్తున్న కష్టకాలంలో పాత్రికేయులను మనం గౌరవించుకునే విధంగా వారికి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేయటం ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన దారం మాల్యాద్రి మరియు వారి మిత్రబృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. కరోనా ని సైతం లెక్క చేయకుండా అనునిత్యం ప్రజలకు వార్తలను అందిస్తున్న పాత్రికేయులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు , సాక్షి నాగభూషణం ఏపీ టౌన్ న్యూస్ నాగరాజు, విశాలాంధ్ర విశ్వనాథ్, మయూరి న్యూస్ అజయ్, కలం కౌంటర్ న్యూస్ చక్కా వెంకట కేశవరావు అక్షర విలేకరి చైతన్య శాసనసభ్యులు మహీధర్ రెడ్డి కి, దాతల కి ధన్యవాదాలు తెలియజేశారు.

## నాటుసారా బట్టీలపై పరంపర దాడులు

గుత్తికొండ మే 27(ప్రజాపాలన ప్రతినిధి ): అడవిలో సారా కాచేందుకు సిద్ధం చేసుకున్న 1600లీటర్ల ఊట బెల్లం ధ్వంసం చేసిన సెబ్ సిఐ.. దట్టమైన అడవిప్రాంతాన్ని ఎంచుకొని విచ్చలవిడిగా బట్టీల స్థావరాలను ఏర్పాటు చేస్తున్న వ్యాపారుల ఆగడాలపై స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బంది నిఘా నేత్రాలకు అడ్డంగా పట్టుపడుతున్న అక్రమార్కులు..పట్టణాల నుండి వస్తున్న బెల్లం అమ్మకాలు జరిపే దుకాణ దారులపై కొరడా ఝులిపిస్తామని అధిక మొత్తంలో బెల్లం అమ్మే వారిపై నిరంతరం తనిఖీలు చేపడతామని సెబ్ ఇన్ ఛార్జ్ సి.ఐ జయరావ్ హెచ్చరించారు.

## 45 సం పైబడిన వారికి మొదటి డోస్ వ్యాక్సినేషన్ ప్రక్రియ ప్రారంభం



మాచర్ల, మే 27, ప్రజాపాలన ప్రతినిధి: మాచర్ల అసెంబ్లీ కరోనా వ్యాక్సిన్ డ్రైవ్ ఇంచార్జ్ సామ్రాట్....మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కరోనా వ్యాక్సిన్ నేషన్ కేంద్రాలలో 45 సంవత్సరాలు పైబడిన వారికి కరోనా వ్యాక్సిన్ మొదటి డోస్ ప్రక్రియ ఈ రోజు నుండి ప్రారంభం అయిందని తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీ రంగారావు గారి ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ పక్రియ ప్రారంభం అయిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక దూరం పాటిస్తూ 45 సంవత్సరాలు పైబడిన వారు కరోనా వ్యాక్సిన్ నేషన్ తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం కేటాయించిన వ్యాక్సినేషన్ కేంద్రాలలో కరోనా వ్యాక్సిన్ తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె పి చారి గారు. డాక్టర్ జయప్రకాష్ గారు డాక్టర్ రామాంజనేయులు గారు. హాస్పటల్ హెడ్ నర్స్ సుందరి గారు అన్న మేరి గారు ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కోవిడ్ ను అడ్డం పెట్టుకుని దోచుకునే ఆసుపత్రులను ఫినిష్ చేయండి

- మానవత్వం లేని వ్యక్తులను చీడ పురుగులుగా చూడండి
- క్షమిస్తే రాబోయే తరాలకు ద్రోహం చేసిన వారవుతాం
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ,మే 27: కోవిడ్ ను అడ్డం పెట్టుకుని రోగులను దోచుకునే ఆసుపత్రులపై జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టాలని, ఇప్పటికిప్పుడు అటువంటి ఆసుపత్రులపై చర్యలు తీసుకోలేకపోయినా భవిష్యత్తులో అక్రమాల ఆధారంగా వాటిని ఫినిష్ చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) సూచించారు. గురువారం గుడివాడ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏఎండీ ఇంతియాజ్ అధ్యక్షతన కోవిడ్ పై జరిగిన డివిజన్ స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ కోవిడ్ సెకండ్ వేవ్ ఉధృతి నేపథ్యంలో వైద్యులు కూడా పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. అయినప్పటికీ వైద్యులపై నమ్మకంతో వచ్చే రోగులను కాపాడేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని కొనియాడారు. దురదృష్టవశాత్తూ కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో డబ్బు సంపాదనే ధ్యేయంగా కోవిడ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. కరోనా సోకిన రోగులు వైద్యం కోసం వస్తే వారికి ఐదారు రోజుల పాటు ఒక ఆక్సిజన్ బెడ్ ను కేటాయిస్తున్నారని, నెగిటివ్ వస్తే ఇంటికి పంపుతూ, ఆక్సిజన్ లెవల్స్ తక్కువగా ఉంటే ఒక సిలిండర్ను ఏర్పాటు చేసుకుని హోమ్ ఐసోలేషన్లో ఉండాలని బలవంతంగా పంపేస్తున్నార న్నారు. ఐదారు రోజుల పాటు వైద్యం చేయించుకున్న రోగులు చచ్చినా, బతికినా తమకేమీ సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలకు ఒక్కో బెడ్ కు నలుగురైదుగురు కరోనా సోకిన రోగులకు వైద్యం అందిస్తూ బాధితులు ఏ పరిస్థితుల్లో ఉన్నా ఇంటికి పంపించేస్తున్నారని అన్నారు. జిల్లా స్థాయిల్లో కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాసుపత్రుల్లోని వైద్యులు, సిబ్బంది ప్రభుత్వానికి మంచి పేరు రావాలన్న దృక్పథంతో పనిచేస్తున్నారని తెలిపారు. రోగులకు మెరుగైన వైద్యం అందిస్తూ వారి ప్రాణాలను కాపాడాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. అలాగే ఇంకో వైపు సమాజంలో డబ్బు సంపాదనే ధ్యేయంగా కొంత మంది వైద్యులు వైద్యం చేస్తున్నార న్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆలోచన చేయాలన్నారు. ఇప్పుడున్న విపత్కర పరిస్థితులను అడ్డం పెట్టుకుని దోచుకోవడమే మార్గంగా పెట్టుకున్న మానవత్వం లేని వ్యక్తులను ఈ సమాజం చీడ పురుగులుగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ఉచ్చం, నీచం, సంస్కారం లేకుండా శవాలపై డబ్బులు ఏరుకునే వ్యక్తులపై జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు. కరోనా విపత్తు తొలగిన తర్వాత కుక్క కాటుకు చెప్పు దెబ్బలా అటువంటి వారిని ఫినిష్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలా కాకుండా వారిని క్షమిస్తే రాబోయే తరాలకు ద్రోహం చేసిన వారమవుతామని మంత్రి కొడాలి నాని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏఎండీ ఇంతియాజ్, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ కే మాధవీలత, గుడివాడ ఆర్డీవో జీ శ్రీసుకుమార్, మున్సిపల్ కమిషనర్ పీజే సంపత్ కుమార్, డీసీహెచ్వో జ్యోతిర్మయి, డిప్యూటి డీఎంహెవో సుదర్శన్ బాబు, గుడివాడ ఏరియా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ఇందిరాదేవి, మండల తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఈ నెల 30న బాపట్ల పండుగ-డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి

- డెల్టా వాసుల చిరకాల కలలకు కార్యరూపం
- రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కష్టానికి ప్రతిఫలం
- అంగరంగ వైభవంగా బాపట్ల మెడికల్ కళాశాల శంకుస్థాపన



బాపట్ల,ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి ఈనెల 30వ తేదీకి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్రంలోని మెడికల్ కళాశాలకు ఈనెల 30వ తేదీన శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాపట్ల మెడికల్ కళాశాల కూడా అదే రోజు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి నూతనంగా ఏర్పడబోయే బాపట్ల జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు మంత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉంది. అంతేకాకుండా డెల్టా వాసులు ఎంతో కాలంగా కలలుకంటున్న పెద్దాస్పత్రి, మెడికల్ కళాశాల కు శంకుస్థాపన జరగడంపై బాపట్ల నియోజకవర్గం తో పాటు డెల్టా వాసులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బాపట్ల జిల్లా అవుతుంది అంటే నమ్మని ప్రజలు, ఈరోజు బాపట్ల కు మెడికల్ కళాశాల వస్తుంది అంటే ఇంకా ఎంతోమంది ఆ షాక్ నుంచి కూడా కోలుకున్నట్లు లేరు. కలలు కనడం ఒక ఎత్తయితే, వాటిని నెరవేర్చే క్రమంలో ఎదురయ్యే ఆటుపోట్లు ఎదుర్కొని నిలబడటం ఒక ఎత్తు. అలాంటిది స్వర్గీయ గవర్నర్ కోన ప్రభాకరరావు దూరదృష్టితో బాపట్ల ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి, దానిద్వారా బాపట్ల ను ఒక విద్యా కేంద్రంగా నెలకొల్పి, ఆయన దూరదృష్టితో బాపట్ల జిల్లా కావాలి అని ఎప్పటినుంచో దాని కోసం పోరాటం చేసిన యోధుడు. తండ్రిగారి ఆశయసాధనకు రాజకీయాల్లోకి వచ్చి, ఆయన బాపట్ల వాసుల కోసం కన్న కలలను నిజం చేయడానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో కలిసి నడిచి, ఈరోజు ఒక బాపట్ల నే కాకుండా ప్రతి పార్లమెంటు ను ఒక జిల్లాగా చేయటానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం వెనుక రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆలోచన ఉందనేది జగమెరిగిన సత్యం. నా గురించి బాగా తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని గర్వంగా చెప్పుకునే రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మొదట 475 కోట్లు బాపట్ల మెడికల్ కళాశాలకు మంజూరు చేస్తే, అవి చాలవు ఇంకా అదనంగా 30 కోట్లు కావాలి అంటే మొత్తం 505 కోట్లు బాపట్లకు కేటాయించి, ఆ మెడికల్ కళాశాల శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్నారు. బాపట్ల కోసం ఎంతో కష్టపడినా, కష్టపడుతున్న ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ఆయన శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నారు. ఈ మహోన్నత ఘట్టాన్ని వీక్షించడానికి బాపట్ల వాసులు ఎంతో పుణ్యం చేసుకున్నారు.





## నంబూరు కల్వరి టెంపుల్ లో కోవిడ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

గుంటూరు, మే 27, ప్రజాపాలన ప్రతినిధి: నంబూరు కల్వరి టెంపుల్ నందు కోవిడ్ కేర్ సెంటర్ ను నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. పాస్టర్ సతీష్ కుమార్, అనిత ఆధ్వర్యంలో 100 పడకల క్వారెంటైన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ కోవిడ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి శ్రీమతి మేకతోటి సుచరిత , బాపట్ల ఎంపీ నందిగం సురేష్ ,పొన్నూరు శాసనసభ్యులు కిలారి రోశయ్య ,నందిగామ శాసనసభ్యులు డా.మొండితోక రామమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.









నరసరావుపేటలో వ్యాక్సినేషన్ కేంద్రాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్ ను పూర్ అజయ్ కుమార్.జడ్.పి.హెచ్.ఎస్ శంకర భారతి పురం నేడు ప్రభుత్వ ఉద్యోగుల వ్యాక్సినేషన్ కార్యక్రమంలో గల కేంద్రాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్ శ్రీవాన్ నుపూర్ అజయ్ కుమార్.

# తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టే మహానాడు కార్యక్రమం మొదటిరోజు



సత్తనపల్లి, మే 27, ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ కోడెల శివప్రసాదరావు గారి కార్యాలయంలో పార్టీ జెండా ఎగురవేసి అన్న నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి. స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులులి ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు సయ్యద్ పెద కరిముల్లా మాట్లాడుతూ 1982 సంవత్సరంలో అన్న నందమూరి తారక రామారావు గారు పేద బడుగు బలహీన మైనారిటీ వర్గాల కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర అని ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఉన్నంతకాలం తెలుగు ప్రజల హృదయాలలో శాశ్వతంగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ అని వ్యవస్థాపక అధ్యక్షుడు అన్న నందమూరి తారక రామారావు అని కొనియాడారు తర్వాత పార్టీ వర్గాలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వినూత్న రీతిలో జనరంజకంగా ప్రజల హృదయాలలో తెలుగుదేశం పార్టీ కీర్తిప్రతిష్టలను మరింత పెంచి న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారిని ఈ రాష్ట్రానికి దశ దిశ నిర్ణయించేది తెలుగుదేశం పార్టీ అని అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారిని కొనియాడారు. లిఅనంతరం జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు జూమ్ సమావేశంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సయ్యద్ పెద కరిముల్లా. పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలీ. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ కంబాల వెంకటేశ్వరరావు. కమలపూడి సంగం డైరీ అధ్యక్షులు యర్రా వెంకటేశ్వరరావు. పార్టీ నాయకులు కొల్లి రామ మల్లేశ్వరరావు. రాయిడి శ్రీనివాస రావు. పోతుగంటి నరసింహారావు. పసుపులేటి లింగేశ్వరరావు. గుర్రం వెంకటేశ్వరరావు. షేక్ సైదా టైలర్. రాంబో బుడే. కల్లూరి చంద్రశేఖర రావు. బండారు నాగరాజు. షేక్ మీరా హుస్సేన్. షేక్ జాను. షేక్ నాగులు. షేక్ రసూల్. స్టార్ సుభాని. గాలి ఆంజనేయులు. షేక్ నిజాముద్దీన్. పాతూరి కోటేశ్వరరావు. శీను తదితరులు పాల్గొన్నారు.

## పురోహితులకు నిత్యావసరాలు పంపిణీ



సత్తనపల్లి మే 27 ప్రజా పాలన : పనులులేక ఇబ్బందులు పడుతున్న పురోహితులకు మరియు ఊర్లో పేద బ్రాహ్మణుల కుటుంబాల వారికి గతములో సత్తెనపల్లి లో పనిచేసి ప్రస్తుతం ముప్పాళ్ల %ూూ×% గా పని చేస్తున్న షణ్ముఖం గారు తనవంతు సాయంగా 40 మందికి 1500 విలువగల నిత్యావసర సరుకులు పంపిణీచేయాలని సంకల్పంతో బేజగం సుబ్రహ్మణ్యం గారిని సంప్రదించిగా వారు వేదగాయత్రి పురోహిత సంఘ మాజీ అధ్యక్షులు, జిల్లా బ్రాహ్మణ సంఘ నాయకులు కల్వకొలను సీతారామశాస్త్రిగారిని కలపుకుని వారిద్దరి ఆధ్వర్యంలో ఈ రోజు 40 మంది బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు షణ్ముఖం గారి చేతులమీదుగా పాతశివాలయం నందు అందిచడమైనది ఈ కార్యక్రమం లో %ూూ×% షణ్ముగంగారు, బగ్గి నరసింహరావు, బీజేపీ పట్టణాధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు మా బ్రాహ్మణ కుటుంబాలకు సహాయం అందించిన శ్రీ గంగా పార్వతీ సమేత భీమ లింగేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఆయురారోగ్య ఐశ్వర్యములు కలగాలని కోరుతున్నాను మరియు వారి కి హృదయ పూర్వక ధన్యవాదాలు

## వృద్ధులకు, కరోనా రోగులకు భోజనం పంపిణీ



కారంపూడి,మే 27, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా సమయంలో పేద వర్గాలకు అలాగే పేద కరోనా రోగుల కు ప్రెస్ క్లబ్ అందిస్తున్న సేవలు అమోహం వారు చేస్తున్న కృషికి తనవంతు సహాయంగా కారంపూడి కి చెందిన ఆతుకూరి రామారావు అండ్ సన్స్ నేను సైతం అంటూ పేద వర్గాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు కరోనా సమయంలో బాధపడుతున్న కరోనా రోగులు అలాగే పేద వృద్ధులు లకు ఆహార పొట్లాలను పంపిణీ చేసి దయగల హృదయం ని చాటుకున్నారు సహజంగా పేద వర్గాలకు సాయం చేసే మనసున్న మనిషి కావడంతో ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేసిన మహొన్నత కార్యక్రమం ఈ కార్యక్రమానికి తన వంతు పేదలకు సహాయం చేశారు ఈ విధంగా పేద వర్గాలకు సహాయం చేస్తున్న ఆతుకూరి రామారావు అండ్ సన్స్ ను కారంపూడి ప్రెస్ క్లబ్ ప్రత్యేకంగా అభినందించింది.

## ఆధార్ కేంద్రాలను తిరిగి ప్రారంభించాలి

**– ప్రక్క మండలాలకు వెళుతున్న ప్రజలు**

**– తీవ్ర అస్వస్థతలు పడతున్న ప్రజలు**

ప్రజాపాలన – పిట్టలవానిపాలెం : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందాలంటే ఆధార్ కార్డు తప్పనిసరైంది. ఆధార్ కు ఫోన్ నెంబర్ లింక్ చేయకపోతే ఏ సంక్షేమ పథకం వర్తించదు. ఈ నేపథ్యంలో వైఎస్సార్ చేయూత పథకం రెండో విడతకు దరఖాస్తులు ప్రారంభంమైన తరుణంలో లబ్ధిదారులు తప్పనిసరిగా ఆధార్ ను ఫోన్ నంబరు లింకు తప్పనిసరిగా చేయాల్సిందేనని అధికారులు తేల్చి చెబుతున్నారు. దీంతో ఆధార్ ను ఫోన్ నెంబరు లింక్ చేయించుకునేందుకు పిట్టలవానిపాలెం మండలంలోని పలు పోస్టాఫీసులో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాల్లో సేవలు నిలిపివేయడంతో చేసిది ఏమి లేక ప్రస్తుత పరిస్థితులలో కరోనా వైరస్ తీవ్రస్థాయిలో విజృంభిస్తున్న నేపథ్యంలో కూడా మహిళలు బిక్కు బిక్కుమంటూ ఆధార్ లింక్ చేసుకునేందుకు కర్లపాలెం, బాపట్ల, పొన్నూరు, చెరుకుపల్లి తదితర మండలాల్లోని ఆధార్ కేంద్రాలకు వెళుతూ అక్కడ పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిట్టలవానిపాలెం మండల పరిధిలోని ప్రజలు ఆధార్ సేవలను వినియోగించుకునేందుకు గతంలో మండలంలోని పలు పోస్టాఫీసులో ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. దీంతో ప్రజలు ఆధార్ సేవలను వినియోగించుకుంటున్నారు. గత కొద్ది రోజులు నుంచి ఆ పోస్టాఫీసులో ఆధార్ సేవలు నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు స్పందించి ఆధార్ సేవలను తిరిగి ప్రారంభించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా అధికారులు యడవల్లి ఎస్సి,ఎస్టీ రైతులకు భయానక వాతావరణాన్ని కల్పిస్తున్నారు



చిలకలూరిపేట, మే 27, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని యడవల్లి గ్రామ రైతులకు జిల్లా అధికారులు భయానక వాతావరణాన్ని కల్పిస్తున్నారూ. భూములను పరిశీలించేందుకు నీటి పారుదల శాఖ అధికారులు వచ్చారు. తమ భూములను పరిశీలించిన చేయడానికి యందుకు వచ్చారని రైతులు ప్రశ్నిస్తే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూములు పరిశీలన చేయడానికి వచ్చామని అధికారులు పేర్కొన్నారు. ఎటువంటి అర్జీలు ఇవ్వకుండానే తమ భూములను ఎలా పరిశీలిస్తారని పలు ప్రశ్నలు సంధించడం తో అధికారులు వెనుతిరిగి వెళ్ళిపోయారు. గత ప్రభుత్వంలో అధికారులు తప్పుడు నివేదికలు తయారు చేసి తమ భూమిని కాజేసేందుకు కుట్ర పన్నారని, అదేవిధంగా ఇప్పుడు కూడా జరుగుతుందని, తమభూముల్లో మైనింగ్ ఉండటం వలన జిల్లా అధికారులు సైతం తమ భూములు చుట్టూ తిరుగుతున్నారని రైతులు పేర్కొన్నారు. ఆనాడు జాతీయ ఎస్సి,ఎస్టీ,కమిషన్ ను ఆశ్రయించడంతో జిల్లా అధికారులు "ఢిల్లీ" చుట్టూ తిరిగారని తిరిగి జాతీయకమిషన్లను ఆశ్రయించటానికి సిద్ధమవుతామని రైతులు అన్నారు. సొసైటీ ఎన్నికలు జరపకుండా వ్యూహాత్మకంగా తమ భూములను కాజేసేందుకు ఎత్తుడలు వేస్తున్నారని రైతులు వాపోయారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో మాట్లాడి ఉద్యమం చేయడానికి వెనుకడుగు వేయబోమని రైతులు అన్నారు. ఈ విషయం ముందుగా జిల్లా అధికారులతో మాట్లాడి తాడో...పేడో తేల్చుకోని ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని రైతులు తెలిపారు.

# మహానాడు ఓ పండుగ లాంటిది:డా.చదలవాడ అరవింద బాబు





నరసరావుపేట, మే 27, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు మహానాడు ఒక పండుగ లాంటిదని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా చేసుకోవాల్సిన అలాంటి పండుగకు,కరోనా వ్యాప్తి మరింత ఉదృతంగా ఉండటం, కరోనా ఆంక్షలు అమల్లో ఉన్న నేపథ్యంలో ఈరోజు, రేపు అనగా గురువారం,శుక్రవారం, రెండు రోజులపాటు వర్చువల్ మహానాడు నిర్వహించడం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు తెలియజేశారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహానాడు 2021 సమావేశంలో పాల్గొన్నారు. మహానాడులో ప్రవేశపెట్టిన తీర్మానాలు పలు అంశాలపై పార్టీ నేతలతో చర్చించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలే ఎజెండాగా మహానాడులో చర్చ జరుగుతుందన్నారు. మహానాడు వేదిక ద్వారా అమరులైన పార్టీ నేతలకు,కోవిడ్ మృతులకు సంతాపం తెలియజేయడం జరుగుతుంది అన్నారు. ముఖ్యంగా కరోనా కట్టడిలో ప్రభుత్వ వైఫల్యం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యం, ఆక్సిజన్ అందక కరోనా బాధితుల మృతి, వ్యాక్సినేషన్ లో ప్రభుత్వ చేతకానితనం, వ్యవసాయం, సాగునీటిపారుదల రంగాల నిర్వహణలో ప్రభుత్వ అవగాహన లోపం, చిత్తశుద్ధి లేమి, రైతు భరోసా, ఇన్ ఫుట్ సబ్సిడీ పేరుతో రైతులకు ప్రభుత్వం చేస్తున్న మోసం, వైసీపీ ప్రభుత్వం రెండు సంవత్సరాల పరిపాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతకాని తనంతో చేసిన అప్పులు, పెంచిన పన్నుల కారణంగా సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు, ఉపాధి లేమి, రాష్ట్రానికి కొరవడిన ఆదాయం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా, వ్యక్తిగత కక్షలతో పలు పరిశ్రమల పై దాడులు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న విధానం, వైన్, మైన్, ల్యాండ్, శాండ్ పేరుతో చేస్తున్న దోపిడీలు, ప్రజా వేదిక కూల్చివేత, ప్రతిపక్షాలు, మీడియాపై దాడులు, ప్రశ్నించిన వారి ఆస్తుల ధ్వంసం తో రాష్ట్రంలో శాంతి భద్రతలను క్షీణింప చేసిన వైసీపీ ప్రభుత్వ తప్పుడు విధానాల పై చర్చించుట, తదితర ప్రజా సమస్యలపై చర్చించడం,అలాగే మన రాష్ట్ర భవిష్యత్తు కోసం చేపట్టవలసిన కార్యక్రమాలు తదితర విషయాలపై మహానాడు వేదిక గా విస్తృతమైన చర్చ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కడియల రమేష్ బాబు,రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షులు వెన్న బాల కోటి రెడ్డి,పెద్దారెడ్డిపాలెం సర్పంచ్ ఇండ్లమూరి రామారావు, సంగం డైరీ మాజీ డైరెక్టర్ మక్కెన ఆంజనేయులు,వ్యలివిం రామిరెడ్డి,కొల్లి బ్రహ్మయ్య,వల్లెపు నాగేశ్వరరావు,పుట్ట సుబ్బారావు, గొట్టిపాటి జనార్దన్ బాబు,పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్,యార్లగడ్డ లింగయ్య, మతంగి బంగారం,మాజీ కౌన్సిలర్ గడ్డం కరిముల్లా,ముంద్రు శివ కోటేశ్వరరావు, తెలుగు యువత యంపరాల ఖాసీం, డా.పీర్,మబు, సుభాని,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరోనా నుంచి కోలుకున్న తర్వాత ఎలాంటి శారీరక వ్యాయామాలు చేయాలి?

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: కరోనా సెకండ్ వేవ్ కొనసాగుతూనే ఉంది. గత కొన్ని రోజులగా కేసుల సంఖ్య ఎక్కువగానే ఉన్నప్పటికీ అంతేస్థాయిలో కరోనా బారినపడి కోలుకుంటున్న వారి సంఖ్య కూడా భారీగానే ఉంటోంది. ఈ వైరస్ నుంచి కోలుకున్నప్పటికీ దాని ప్రభావం మాత్రం మరికొంత కాలం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తులతోపాటు రక్తం గడ్డకట్టడం సహా పలు సమస్యలు ఏర్పడుతున్నాయి. దీనివల్ల గుండె, ఇతర అవయవాలకు రక్తం సరిగా సరఫరాగాక, వాటి పనితీరులో తేడా వస్తోంది. పక్షవాతం, గుండెపోటు వంటి ప్రమాదకర పరిణామాలకూ దారితీస్తోంది. ఇటువంటి సమయం లో ఫిజియోథెరపీతోపాటు వ్యాయామం చేయడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. చెస్ట్ ఫిజియోథెరపీ, బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లతో కరోనాకు ముందు, తర్వాత పేషెంట్ల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందని స్పష్టం చేస్తున్నారు. ప్రోనింగ్ పొజిషన్, పర్స్‌డ్ లిప్, డయాఫర్మేటిక్, సెగ్మెంటల్ బ్రీతింగ్, స్పైరోమెట్రీ ఎక్సర్‌సైజ్‌లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని సూచిస్తున్నారు. కోవిడ్ నుంచి కోలుకున్నవారు వ్యాయామాలు చేసే సమయంలో కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

**3 నెలల పాటు అప్రమత్తంగా ఉండాలి**

పోస్ట్ కోవిడ్ కేర్ చాలా ముఖ్యం. కరోనా బారినపడి కోలుకున్న తర్వాత మూడు నెలల వరకు మరింత అప్రమత్తంగా ఉండాలి. బ్రీతింగ్, స్పైరో మెట్రీ ఎక్సర్‌సైజ్‌లతోపాటు శారీరక వ్యాయామం, వాకింగ్ వంటివి చేయాలి. స్పైరోమీటర్ పరికరం అందుబాటు ధరలోనే దొరుకుతుంది. ఈ పరికరంలో మూడు రంగుల బాల్స్ ఉంటాయి. పైపు ద్వారా గాలి ఊదుతూ ఆ బాల్స్‌ను పైకి లేపాలి. ఇలా ప్రతి రెండు గంటలకు పదిసార్లు చేయాలి. యూరిక్ పంప్, యాక్టివ్ ఆర్ఓఎం ఎక్సర్‌సైజ్‌లు చేస్తే శరీరంలోని అన్నిభాగాలకు రక్త ప్రసరణ సక్రమంగా జరిగి రక్తం గడ్డలు కట్టే ప్రమాదం తగ్గుతుంది.

**ఊపిరితిత్తుల సామర్థ్యం పెంచుకోవాలి**

ఫిజియోథెరపీ టెక్నిక్స్‌తో కరోనా మహమ్మారిని నియంత్రించవచ్చు. కరోనా బారినపడి నెగెటివ్ వచ్చిన తర్వాత తప్పనిసరిగా బ్రీతింగ్, స్పైరోమెట్రీ ఎక్సర్‌సైజ్‌లు చేయాలి. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం పెరగడంతోపాటు ఇతర రుగ్మతలు తిరిగి దరిచేరవు. మానసిక ప్రశాంతత, బలవర్ధకమైన ఆహారం అవసరం.

**ఆస్పత్రిలో చేరకున్నా ఫిజియోథెరపీ**

కరోనా సోకి ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నా, హోం ఐసోలేషన్‌లో ఉన్నా కూడా ఫిజియోథెరపీ తీసుకోవడం మంచిది. శరీరం పరిస్థితి యుద్ధంలో గెలిచినప్పటికీ అలసిపోయిన సైనికుడిలా అవుతుంది. ఊపిరితిత్తుల చుట్టూ ఉండే డయాఫ్రం, ఇతర కండరాలు బలహీనం అవుతాయి. వాటికి తిరిగి బలం చేకూర్చేందుకు ఫిజియోథెరపీ ఉపయోగపడుతుంది. ఆస్పత్రిలో ఆక్సిజన్, వెంటిలేటర్‌పై చికిత్స తీసుకున్నవారు మరింత బలహీనంగా అవుతారు. వారు మొదట కొద్దిరోజులు విశ్రాంతి, మంచి పోషకాహారం తీసుకోవాలి. తర్వాత ఫిజియోథెరపీ, వ్యాయా మాలు మొదలుపెట్టాలి. వీటిని ఇంట్లోనే చేసుకోవచ్చు. రోజూ 10–15 నిమిషాలు చేస్తే సరిపో తుంది. రెండు, మూడు నెలలు కంటిన్యూ చేస్తే కండరాలు బలోపేతం అవుతాయి. అయితే ఏదైనా డాక్టర్లు, నిపుణుల సూచనల మేరకే చేయాలి.

**మరికొన్ని జాగ్రత్తలు:**

కోవిడ్ వైరస్ సోకిన నేపథ్యంలో చాలా రోజులు లేదా వారాల తరబడి శారీరక శ్రమ లేకుండా ఉంటారు. దీంతో మన కండరాలు, మన శరీరం కొన్ని భౌతికంగా కొన్ని కదలికలు, పనులు చేయడానికి అలవాటుపడవు. మీరు కోవిడ్ సమయంలో కోల్పోయిన శక్తిని తిరిగి తెచ్చుకునేందుకు కొన్ని వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది. రోజుకు కనీసం 20 నుంచి 30 నిమిషాలు వ్యాయామం చేయడం వల్ల మీరు కోల్పోయిన బలాన్ని తిరిగి పొందవచ్చు. తద్వారా మీ శ్వాసప్రక్రియ కూడా మెరుగుపడుతుంది. ప్రస్తుతం మీరు కోవిడ్ నుంచి కోలుకునే దశలో ఉంటారు కాబట్టి వ్యాయామంలో ఏది సాధ్యమో అది చేయండి. ఉదాహరణకు నిలబడి అయినా లేదా కూర్చుని కూడా వ్యాయామాలు చేయవచ్చు. కవాతు చేయడం వంటి వ్యాయామాలు కూడా మీరు అక్కడికక్కడే చేసుకోవచ్చు. ఉదా: మీరు మీ ఇంటి మెట్ల మీద ఒక మెట్లపైకి ఎక్కడం, కిందకి దిగడం (అవసరమైతే హ్యాండ్ రోల్ ను పట్టుకోవచ్చు). లేదా అరుబయట నడవడం లాంటి వ్యాయాయాలు చేయవచ్చు. శక్తిని పెంచే వ్యాయామాలైన వాల్ పుషప్స్ చేయాలి. ( నేలకి బదులుగా గోడపై మీ చేతులను ఉంచడం ద్వారా స్టాండింగ్ పుషప్స్ చేయడం) గోడకు వీపును ఆనించి గుంజీలు తీసిన విధంగా కిందకూ పైకి లేవడం. వారానికి మూడు సార్లు స్ట్రెచ్చింగ్ ఎక్సర్ సైజులు చేయడం అలవాటు చేసుకోండి. ఇందులో భాగంగా ముందుగా మీరు మూడు వ్యాయామాలను ఎంచుకుని ఒక్కొక్కదాన్ని 10సార్లు చేయండి. అలా క్రమక్రమంగా బరువుతో పాటు ఎక్కువసార్లు చేస్తూ వెళ్లండి. ఎల్లప్పుడూ స్ట్రెచ్చింగ్ ఎక్సర్ సైజ్ లతో వ్యాయామం ముగించండి. ఉదాహరణకు, మీరు మీ చేతులను భుజాల వరకు ఇరువైపులా తిప్పండి. ఆ తర్వాత మీ అరచేతులను పైకి, కిందికి తిప్పండి. ఇవి మీరు వ్యాయామాన్ని తిరిగి ప్రారంభించడానికి చేస్తున్న కొన్ని సూచనలు. మీరు ఇతర వ్యాయామాలు కూడా చేసుకోవ చ్చు.. మీరు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది మరియు అలసిపోయి నట్టు అనిపించకపోతే ఉదయం పూట కొన్ని నిమిషాలపాటు నడవడం మంచిది. చాలా రోజుల తర్వాత వ్యాయామం చేస్తున్నారు కాబట్టి ఈ సమయంలో కొంచెం ఆయాసంగా అనిపించడం సాధారణమే అని గుర్తించుకోండి.

**డాక్టర్ అర్జా శ్రీకాంత్**
**స్టేట్ నోడల్ ఆఫీసర్, ఏపీ**
**కోవిడ్–19**
**కమాండ్ కంట్రోల్**

## పెరిగిన ధరలకు అనుకూలంగా దిగుమతి రేటు పెంచాలి



నరసరావుపేట, మే 27, ప్రజాపాలన ప్రతినిధి: పెరిగిన ధరలకు అనుగుణంగా అనుకూలంగా దిగుమతి రేటు పెంచాలని ఏ ఐ టి యు సి కార్యదర్శి వైజాగ్ వైదన వెంకట్ అన్నారు. గురువారం స్థానిక నరసరావుపేటలో లిక్కర్ గూడెం వద్ద కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ టి యు సి కార్యదర్శి వైదన వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నరసరావుపేటలో బేవరేజ్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఏపీ బేవరేజెస్ హమాలీల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా దిగుమతి 5 రూపాయల 20 పైసలు నుండి 6 50 పైసలు పెంచాలి కరోనా బారినపడిన హమాలీలకు పూర్తి వైద్యం అందించాలి ప్రభుత్వం అందించాలి కరోనా బారిన పడి మరణించిన హమాలీలు కు కుటుంబానికి 50 లక్షలు బీమా సౌకర్యం కల్పించాలి కల్పించాలి హమాలీలకు పని భద్రత పిఎఫ్ ఈ ఎస్ సౌకర్యం కల్పించాలి అదేవిధంగా నేటికీ మూడోరోజు డిపో మేనేజర్ లకి కూలి రేట్లు పై వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది గేటు దగ్గర నిరసన తెలియ చేయడం జరిగింది . ఈరోజు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగింది రేపు అర్ధనగ్న ప్రదర్శన జరుగుతోంది ప్రభుత్వం స్పందించి వెంటనే ఏపీ బేవరేజెస్ లో పనిచేస్తున్న కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, శ్రీధర్ ,లక్ష్మారెడ్డి, ఆదిరెడ్డి, సూరి ,పుల్లారెడ్డి, కోటిరెడ్డి, శివ ,నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కోవిడ్ టీకా వేయించుకోవాలి

చిలకలూరిపేట. ప్రజాపాలన: ప్రస్థుత విపత్కర పరిస్థితుల దృష్ట్యా కోవిడ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరిస్తూ భౌతిక దూరం పాటించాలని వారికి సూచించారు. గురువారం ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు మండల కేంద్రం నాదెండ్లలో పర్యటించారు. నాదెండ్లలో ఉన్న శాశ్వత కోవిడ్ టీకా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరికి టీకా అందేలా చర్యలు తీసుకుంటుందని, అవకాశాన్ని వినిగియోగించుకోవాల్సిందిగా వారిని కోరారు. టీకా ఒక్కటే కోవిడ్ కట్టడికి సరైన మార్గమని వివరించారు. గ్రామంలో రెండ్రోజుల క్రితం వివాహమైన నూతన వధూవరుల గృహాన్ని సందర్శించి వారిని అభినందించి, ఆశీర్వదించారు. కొద్దిసేపు వారి కుటుంబీకులతో ముచ్చటించారు. అనంతరం అక్కడే ఉన్న శాశ్వత కోవిడ్ టీకా కేంద్రాన్ని సందర్శించారు. నాదెండ్ల మండల ఇన్సిడెంట్ కమాండర్, తహశీల్దార్ దేవిశెట్టి మల్లిఖార్జున రావు, వైద్యాధికారి కె. ప్రియాంక ఆయనకు స్వాగతం పలికారు. టీకా కేంద్రం నిర్వహణ గురించి ఆయనకు వివరించారు. కేంద్రానికి వచ్చే లబ్ధిదారులు అసౌకర్యానికి గురి కాకుండా చర్యలు చేపట్టినట్లు ఆయనకు వివరించారు.

## ఓటుకు నోటు కేసులో చంద్రబాబుకు క్లీన్ చిట్

ఒంగోలు, మే 27(ప్రజాపాలన ప్రతినిధి ):లిఓటుకు నోటుకు కేసులో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఊరట లభించింది. తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి వేం నరేంద్రరెడ్డిని గెలిపించడానికి ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ ప్రలోభపెట్టడానికి చంద్రబాబు, అప్పటి టిడిపి ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి ప్రయత్నించారని అప్పట్లో కేసు నమోదు అయింది. అప్పట్లో ఈ అంశం తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్రంలోనూ సంచలనం సృష్టించింది. ఈ కేసులో ఎంపి రేవంత్ రెడ్డిపై కేసు నమోదు అయింది. చంద్రబాబు పాత్రపై తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు సాగాయి. రేవంత్ రెడ్డితో ఆయనే సొమ్ములు ఇప్పించారని ఆయన ప్రత్యర్థులు తీవ్రస్థాయిలో ఆరోపించారు. అయితే అవన్నీ అవాస్తవాలంటూ నేడు ఏసీబీ, ఈడీలు తమ ఛార్జ్ షీట్ లో పేర్కొంటూ ఆయనకు క్లీన్ చిట్ ఇచ్చాయి. చంద్రబాబుకు వ్యతిరేకంగా ఎటువంటి సాక్ష్యాలు లభించలేదని దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి.

## నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా ముందుకు నడవాలి: జిల్లా పిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్



నరసరావుపేట,మే 27, ప్రజాపాలన ప్రతినిధి: పిసిసి అధ్యక్షులు శైలజానాథ్ పిలుపు మేరకు నరసరావుపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ అధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ నెహ్రూ స్వాతంత్ర సమర యోధుల గా గాంధీ కలిసి స్వాతంత్ర్యం సాధించి అనంతరం మొట్ట మొదటి ప్రధానిగా భారతదేశానికి ఎనలేని సేవలు చేశారు. వారి మిశ్రమ ఆర్థిక విధానాలతో భారత దేశాన్ని అభివృద్ధి చేసి ప్రపంచ దేశాల సరసన గౌరవంగా నిలబెట్టారు. వారిని ఈ సందర్భముగా గుర్తు చేసుకుని వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు పోవాలని కార్యకర్తలను కోరినారు. ఈ కార్యక్రమములో జిల్లా మైనారిటీ నాయకులు ఎస్.ఎం.బాషా ,కంచర్ల ఇమ్మి,కొండలు తదితరులు పాల్గొన్నారు.

# మాతా రమాబాయి అంబేడ్కర్ 86వ మహాపరినిర్వాణ రోజు:అరియ నాగసేన బోధి

## మా కోసం,మా భవిష్యత్ కోసం తన కన్నపిల్లల్ని సంపుకున్న మాతృమూర్తి ''మాతృత్వానికి నిలువెత్తు నిదర్శనం.'' ''బాబాసాహెబ్ చదువుకు బ్యాక్ బోన్''



ఇప్పటి తల్లుల్లా స్వార్ధంఉండి ఉంటే భవంతుల్లో రాజ భోగాలు అనుభవిస్తూ ఉండేది...కానీ ఈ దేశ అణగారిన వర్గాల కొరకు తను తన జీవితాన్నే కాక తన పిల్లల జీవితాల్ని కూడా కోల్పోవాల్సి వచ్చింది. మహారాష్ట్ర లోని సెంట్రల్ ఇండియాలోని కొంకణ్ ప్రాంతంలో "ధాబోల్" సమీపంలోని "వణంది" గ్రామంలో 1898 సంవత్సరం ఫిబ్రవరి 7 వ తేదీన జన్మించారు. చిన్నప్పుడు రమాబాయి ను రామీబాయి అని పిలిచేవారు. రమాబాయి తల్లి మరణించడంతో తండ్రి భికూధూత్రే అతికష్టం మీద తన నలుగురు బిడ్డలను పెంచేవారు. సముద్రం చేపలను బుట్టలతో మోసేపని చేయడం వలన ఆరోగ్యం దెబ్బతిని గుండెల్లో నొప్పితో కాలం చేసారు. నలుగురు బిడ్డలు అనాథలు అవడంతో రమాబాయి చిన్నాన్న శంకర్ ధూత్రే ఆ బిడ్డల బాధ్యతలు తీసుకున్నారు. ఈయన ప్రింటింగ్ ప్రెస్ లో పనిచేసేవారు. రమాబాయి అక్క గౌరీబాయి ,చెల్లెలు మీరాబాయి,తమ్ముడు శంకర్ లు. గౌరీబాయికు చిన్నప్పుడే పరిణయం జరిగింది. రమాబాయి కు కూడా పరిణయం చేయాలని శంకర్ ధూత్రే చూస్తున్న సమయంలో అంబేడ్కర్ తండ్రి రామ్ జీ సక్పాల్ మాలోజీ కూడా తన తనయుడు అంబేడ్కర్ కు పరిణయం చేయాలని చూస్తున్నారు. అంబేడ్కర్ ను మొదటి సారిగా పాఠశాలలో చేర్పిన ఊరి "ధాబోల్". అంబేడ్కర్ తండ్రి ధాబోల్ పరిసర ప్రాంతాల్లో సంబంధాలు చూస్తుండగా రమాబాయి కనబడుతుంది. రమాబాయి గుణగణాలు గమనించిన రామ్ జీ సక్పాల్ మాలోజీ అంబేడ్కర్ కు ఇచ్చి పెళ్ళి చేయాలని రమాబాయి చిన్నాన్న శంకర్ ధూత్రే ను కలిసి సంబంధం ఖాయం చేసుకున్నారు.

**రమాబాయి పరిణయం**

అంబేడ్కర్ కు రమాబాయి కు 1908 సంవత్సరం మంబాయి నగర సబ్ స్టేషన్ పరిధిలోని భాయ్ జిల్లాలోని చేపల మార్కెట్ లో రాత్రి పరిణయం జరిగింది. చేపల కంపు కొడుతున్న ఆ మార్కెట్ లో మరొక పక్కన మురికి నీటిలో పరిణయం జరిగింది. రమాబాయికు పరిణయం సమయానికి ఆమె వయస్సు 9 సంవత్సరాలు. అంబేడ్కర్ వయస్సు 16 సంవత్సరాలు. హిందూ సమాజంలో సవర్ణులు అయిన బ్రాహ్మణ ధర్మం ప్రకారం బాల్య వివాహాలు జరగేవి. సవర్ణులు పాటిస్తున్న బాల్య వివాహాలను అసవర్ణులు కూడా పాటించారు. పై వర్ణాలు యొక్క ప్రభావం కింది వర్ణాలు మీద కూడా ఉంది. మురికి పై నుండి కదా కిందకు వచ్చేది. 1924 సంవత్సరం నాటికి బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేడ్కర్ - రమాబాయి దంపతులకు ఐదుగురు గురు పిల్లలు..

1.యశ్వంత్ రావు
2.గంగాధర్
3.రమేశ్
4.ఇందు
5.రాజారత్న

యశ్వంత్ రావు తప్ప మిగిలిన నలుగురు పిల్లలు రెండు, రెండున్నర సంవత్సరాల వయస్సులో రక్త హీనత, పోషకాహార లోపంతో చనిపోయారు. రమాబాయి అంబేడ్కర్ లకు తీరని వేదనను మిగిల్చింది. చిన్న వయసులోనే యశ్వంత్ రావు పోలియో వ్యాధి గ్రస్థుడు. చిన్నవాడైన రాజారత్న అంటే రమాబాయి కు ఎంతో ఇష్టం. ఎంతో గారాబంగా రాజారత్న ను పెంచారు. రాజారత్నకు 9 నెలలు నిండే వరకూ రమాబాయి సపర్యలు చేసింది. 1926 జూలై 19 వ తేదీన రాజారత్న నిమోనియాతో కాలం చేశాడు. బాధాకరం ఏమిటంటే రమాబాయి కూడా రక్త హీనతతోనే మరణించింది. మిషన్ కుట్టి, పేడ ఏరి పిడకలు అమ్మి కుటుంబాన్ని పోషించేది. ఈ విషయంఅంబేడ్కర్ గారు తన రచన "థాట్స్ ఆఫ్ పాకిస్తాన్ '' అనే గ్రంథంలోనుదహరించారు. అందరిలోకి చిన్న వాడు రాజరత్న చాలా అందమైనవాడు. చిన్నతనంలోనే వైద్యానికి
డబ్బులేక మరణించాడు. ఇతని మరణం అంబేడ్కర్ ని కుంగతీసింది. తను, తన బిడ్డలు ఎన్ని పాట్లు పడ్డా, ఏనాడు అంబేడ్కర్ గారి చదువులకు గానీ, పోరాటాలకు గానీ అవరోధం కలిగించని మహాసాధ్వి మాతా రమాబాయి." నేను విదేశాలకు ఉన్నత చదువులకు వెళ్లిన సమయంలో రేయింబవళ్ళు ఇంటి కోసం ఒంటరిగా అన్ని బాధలు సహించిన రమాబాయి నేటికి కూడా వాటన్నింటిని సహిస్తూనే ఉంది. నేను స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత కూడా ఆపత్కాలంలో తలపై పెట్టుకున్న ఆ పేడ తట్టను ఆమె వదలాలని కానీ,వెనక్కు ముందుకు చూడాలని కానీ తలవంచలేదు. అట్టి మమతా మూర్తి, సుశీలమతి అయిన రమాబాయి తో రోజులోని 24 గంటలలో అర్ధగంట కూడా గడపలేక పోయేవాడను. డాక్టర్ అంబేడ్కర్ 3-2-1928న రమాబాయి త్యాగాన్ని ఉద్దేశించి "బహిష్కృత్ భారత్" పక్ష పత్రికలో వ్రాసిన సంపాదకీయంలో ఈ విధంగా వ్రాశారు."చాలా మంది అంబేడ్కర్ మిత్రులు సహాయ పడటానికి ముందుకొచ్చినా వారి సాయాన్ని రమాబాయి సున్నితంగా తిరస్కరించారు. ఇంకో విషయాన్ని ప్రస్తావించుకోవాలి. అంబేడ్కర్ సోదరుడు బలరాం ఒక చిన్న సంస్థలో ఉద్యోగం చేస్తూ ఈ పరిస్థితులను గమనించి ఇంట్లో వాళ్లందరికీ కొత్త బట్టలు కొనడానికి డబ్బులు ఇచ్చారు. రమాబాయి కోసం కూడా కొత్త చీర తెచ్చుకొమ్మని డబ్బులిచ్చారు కానీ ఆ డబ్బుతో రమాబాయి అంబేడ్కర్‌కు ధోవతుల జత, ఒక వరువు, దిండు, అన్నం తినేందుకు కూర్చునే పీట కొని తెచ్చారు.'' రమాబాయి కుమారులలో ఒకరైన యశ్వంత్‌రావుకి పోలియో రావడంతో వైద్య ఖర్చులు కూడా లేని స్థితిలో సంసారాన్ని ఈదడమే కష్టంగా మారింది. ఆమె పిల్లల్లో తొలి సంతానం రమేష్‌తో సహా గంగాధర్, ఇందు, రాజరత్న అనారోగ్యంతో మరణించడం ఆమెను మానసికంగానూ, శారీరకంగానూ కుంగదీసింది. ముఖ్యంగా రాజరత్న మరణం ఆమెను తీవ్ర అనారోగ్యానికి గురిచేసింది. 1935 మే 27న వారి దాదర్ రాజగృహలో అంబేడ్కర్ ప్రేమతో 'రాము'గా పిలుచుకునే రమాబాయి 38 సంవత్సరాల వయసులోనే అంబేడ్కర్‌కి శాశ్వతంగా దూరమయ్యారు.

రమాబాయి సుగుణశీలి,మహాసాధ్వి రమాబాయి చదువుకోలేదు, తెలివైన రమాబాయి గురించి ముందుగానే అంబేడ్కర్ కు తెలుసు. ఇద్దరూ ఎంతో గౌరవంతో జీవించారు. అంబేడ్కర్ - రమాబాయి లు త్యాగం, గౌరవం, నమ్మకం కలిగి ఉండేవారు. ఒకరినొకరు అర్థం చేసుకోవడం వల్ల చక్కని బంధం ఏర్పడింది. డా. అంబేడ్కర్ తన భార్య రమాబాయి ను ప్రేమగా ''రాము'' అని పిలుచుకునేవారు. రమాబాయి తన భర్తను ఎంతో ప్రేమతో "సాహెబ్" అని పిలిచేవారు. అంబేడ్కర్ తన జాతి ప్రజలు అనుభవిస్తున్న అంటరానితనం, వివక్ష, కష్టాలు గురించి పోరాటం చేయడాన్ని చూసి,ఈ దేశం కోసం తన భర్త చేస్తున్న త్యాగం గురించి ఎంతగానో గర్వించేది. ఏనాడూ రమాబాయి అంబేడ్కర్ ను వెనక్కి లాగే ప్రయత్నం చేయలేదు. తన భార్యకు అంబేడ్కర్ చదువునేర్పే ప్రయత్నాలు చేశారు. ఆమె పెద్దగా చదువుపట్ల ఆసక్తి చూపలేదు. ఇంట్లో పనులు అన్నీ తానే చూసుకునేది. సంతకం పెట్టడం నేర్చుకున్న రమాబాయి తన భర్త చేస్తున్న సమాజ సేవకు తను పూర్తి తోడ్పాటును అందించడంలోనే ఉండిపోయింది. మానసికంగా చాలా తెలివైన రమాబాయి చదువుకున్నా తన భర్త విద్యావేత్తగా ఎదుగుతుండటం చూసి ఎంతగానో ఆనందించేవారు.

మహాసాధ్వి రమాబాయి

రమాబాయి తన భర్త చదువుకోవడం కోసం డబ్బులు దాచేవారు. తన భర్త ఇచ్చిన 50/- రూపాయలను కూడా ఆమె రూ 1.50/- చొప్పున 30 పొట్లాలు కట్టేవారు. మిగతా 5/- రూపాయలు ముఖ్యమైన ఖర్చులు కోసం దాచేవారు. రోజుకు ఒక పొట్లం చొప్పున ఖర్చు చేసేవారు.

రమాబాయి దయనీయ జీవితం

తన కుటుంబం కోసం రమాబాయి పేడ ఎత్తి పిడకలు తయారు చేసి ఇంటింటికి తిరిగి అమ్మేవారు. పేడ కోసం పక్క గ్రామాలకు వెళ్ళేవారు. రమాబాయి పిడకలు అమ్ముతుంటే ఇరుగుపొరుగు మహిళలు వెటకారంగా మాట్లాడేవారు. రమాబాయి సున్నితంగా కుటుంబం కోసం పిడకలు అమ్మి కష్టపడుతుంటే ఎందుకు సిగ్గు పడాలి? అని రమాబాయి ఎదురు సమాధానం చెప్పేవారు.

కరుణగల రమాబాయి

నిమ్నజాతుల వారికి కమ్యూనల్ అవార్డు మేలు చేసేది. దానికి వ్యతిరేకంగా గాంధీ పూనాలోని ఎరవాడ జైలులో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. గాంధీ ఆరోగ్యం క్షీణించడంతో గాంధీకి ప్రాణభిక్ష పెట్టమని గాంధీ భార్య కస్తూరిబా ,సరోజిని నాయుడు మరికొందరు మహిళలు అంబేడ్కర్ ఇంటికి వెళ్ళి అర్థించారు. ఈ విషయం తెలుసుకున్న రమాబాయి బాబాసాహెబ్ దగ్గరకు వెళ్ళి గాంధీ ప్రాణాలు ఎలాగైనా కాపాడండి లేదంటే ఆ పాపం మీకు చుట్టుకుంటుంది అంటూ ప్రాధేయపడ్డారు. వేల సంవత్సరాల మన బతుకులను బాగుచేసుకునే అవకాశాన్ని గాంధీ కాజేయాలని చూస్తున్నాడు అని అంబేడ్కర్ అంటారు. రమాబాయి అమాయకంగా ఎలాగైనా గాంధీ ప్రాణాలు కాపాడి కస్తూరి బా కు పతిభిక్ష పెట్టమంటుంది. రమాబాయి ఎంతటి కరుణ గల మనసున్న మాత అనేది మనం అర్థం చేసుకోవచ్చు. మాబాయికు అనారోగ్యం వచ్చి మంచానపడినప్పుడు అంబేడ్కర్ తలుపు దగ్గర నుంచే చూసి వాకబు చేసి వెళ్ళేవారు. ఆమెతో గడిపే సమయం ఆయనకు ఉండేది కాదు. దీంతో రమాబాయి ఎంతో బాధపడేవారు. ఉపశామ్ గురూజీ రమాబాయి ను చూడటానికి వచ్చినప్పుడు రమాబాయి తన బాధను ఆయనతో చెబుతోంది. ఉపశామ్ గురూజీ అంబేడ్కర్ దగ్గరకు వెళ్ళి రమాబాయి మనోవేదనను ,అనారోగ్య పరిస్థితిని వివరించగా ఏడు కోట్ల అంటరాని వాళ్ళ జబ్బును తీర్చడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. దీనికి నా భార్య కూడా సహకరించాలని ,ఆమె ఆరోగ్యం కోసం అన్ని ఏర్పాట్లు చేశానని, తనతో గడిపేందుకు సమయం ఇవ్వలేక పోవడం నా తప్పేనని అంబేడ్కర్ వాపోతారు. రమాబాయికు ఎప్పటినుండో పండరీ పురం వెళ్ళి విఠోభాను చూడాలని ఉండేది. తన చివరి కోరిక తీర్చమని అంబేడ్కర్ ను కోరగా ఒకరోజు పండరీ పురం తీసుకుని వెళ్ళారు. అంటరాని వాళ్ళ కారణంగా 100 గజాల దూరం నుండే దర్శనం చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. రమాబాయి ఎంతో ఆవేదన తో ఏడ్చింది. ఆ సమయంలో అంబేడ్కర్ భక్తులకు దర్శనం చేసుకునే అవకాశం ఇవ్వని విఠోభా దేవుడు ఎట్లా అవుతాడని ప్రశ్నించారు.

1935 మే నెల 26 న రమాబాయి ఆరోగ్యం మరింత క్షీణించి బొంబాయిలోని దాదర్ లో నిర్యాణం చెందారు. చివరి సారిగా రమాబాయి భర్త తో " సాహెబ్ మీరు నా ఏడు కోట్ల పిల్లలు గురించి శ్రద్ధ వహించండి. వాళ్ళకి సేవ చేయడమే మీ లక్ష్యం. మహోన్నతమైన ఆ దారి నుండి మీరు ఎన్నడూ తొలగవద్దు. వారికి గౌరవమర్యాదలు కల్పించవలసిన బాధ్యత మీదే." అని చిన్న స్వరంతో పలికారు. బాబాసాహెబ్ ఎంతో దుకి?ంచారు. భార్య మరణంతో చిన్న పిల్లవాడు వలె బాబాసాహెబ్ ఏడ్చారు. వారం రోజుల పాటు గది నుండి బయటకు రాలేకపోయారు. ఆ సమయంలో బౌద్ధ భిక్షువుగా మారాలని చీవరాలు కూడా ధరించారు. మిత్రులు సలహాతో తన అబి.(ెాయ్ం మార్చుకున్నారు. ఎందుకంటే కోట్లాదిమంది ప్రజలకు సేవచేయాలంటే పోరాటం తప్పనిసరి కాబట్టి. 1945 లో అంబేడ్కర్ తన గ్రంథం "పాకిస్తాన్ లేదా భారతదేశ విభజన'' గ్రంథాన్ని రమాబాయికు అంకితం ఇస్తూ రమాబాయి గురించి ఇలా వ్రాసారు " ప్రియమైన రాముకి! సాత్వికమైన ఆమె మనస్సు ఆమెలోని మానసిక సద్భావనలతో పవిత్రమైన సదాచారాలతో దుక?భరితమైన దినాల్లో నాకు అండగా నిలబడింది. అప్పుడు మాకు ఎవరూ సహకరించలేదు. పేదరికం, బాధలు నిలువునా ముంచినన్నా అత్యంత సహనశీలతతో ,బలిదానంతో త్యాగం కర్తవ్య పరాయణాలతో నన్ను నడిపించిన ఆమె స్మృతిలో నివాళి.

## కర్లపాలెం యస్ఐ దాతృత్వానికి ధన్యవాదములు

**విపత్తు సమయం లో విశిష్ట సేవ.ఇనకొల్లు. పోలీస్ రావు**

బాపట్ల, మే 27, ప్రజాపాలన ప్రతినిధి: కర్లపాలెం యస్ ఐ అంజయ్య దాతృత్వానికి ధన్యవాదములు అని కర్లపాలెం రెడ్ క్రాస్ చైర్మన్ ఇనకొల్లు. పోలీస్ రావు అన్నారు. గురువారం కర్లపాలెం లో లంక కాలువ దగ్గర ఉన్న గిరిజన కుటుంబాలకు బియ్యము, కూరగాయలు, నిత్యావసర సరుకులను యస్ ఐ అంజయ్య సహకారంతో రెడ్ క్రాస్ వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పోలీస్ రావు అధ్యక్షత వహించగా, యస్ ఐ అంజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యస్ ఐ అంజయ్య మాట్లాడుతూ, లాక్డౌన్ సమయంలో ఉపాధి కోల్పోయి కడుపు నిండా తినటానికి తిండి లేని వారికి ప్రభుత్వ సహాయం తో పాటు స్వచంధ సంస్థలు కూడా చేయూతనివ్వాలని కోరారు. ఈ సందర్భంగా 20 గిరిజన కుటుంబాలకు, బియ్యం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, ఎం .పరమానంద కుమార్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.





## రజక కాలనీలో నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలి

పిడుగురాళ్ల, మే 27, ప్రజాపాలన ప్రతినిధి: రజక కాలనీలో నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలని గురువారంస్థానిక పిడుగురాళ్ల న్యూ బైపాస్ పక్కన గల రజక కాలనీను దళిత బహుజన నాయకులు సందర్శించడం జరిగింది. గత నలభై రోజుల క్రితం రజక కాలనీలోని నిరుపేద ఎస్టీ కులాల వారి అభ్యర్థన మేరకు అంద బడిన సమాచారం మేరకు గృహాలు కోల్పోయిన ఎస్టీ కులాల వారిని పరామర్శించి అందుకు గల కారణాలను విచారణ చేయడం జరిగింది గత పది సంవత్సరాలుగా చెరువు పోరంబోకు భూమిలో పేదలు వారి తహత కొద్ది గృహాలను ఏర్పాటు చేసుకుంటే ఆక్రమణదారులు ఆక్రమిత పాకాలు వేస్తున్నారని నెపంతో మున్సిపల్ అధికారులు వారి సిబ్బందితో ఆ గృహాలను కూల్చివేయడం హేయమైన చర్య అని నాయకులు ఖండించారు. అదే స్థలాల లో పది సంవత్సరాలుగా పేదలు గృహ నిర్మాణాలు చేసుకుని అదే స్థలాల్లో నివసిస్తూ వారి గృహాలలో రేషన్ కార్డులు,ఆధార్ కార్డులు,ఓటర్ కార్డులు,పొంది వివిధ రకాల సంక్షేమ పథకాలు పొందుతున్నప్పటికి ఆక్రమణ దారులు అనే సాకుతో,అండగా ఉండాల్సిన అధికారులే పేదల గృహాలు కూల్చివేయడం సబబు కాదని నిజమైన ఆక్రమణ దారులను వదిలేసి ప్రభుత్వ అధికారులు పేదలను టార్గెట్ చేయడం ఏమిటని నాయకులు ప్రశ్నించారు మున్సిపల్ కమిషనర్ ని కలిసి పేదల తరపున వినతి పత్రాన్ని అందజేసి క్షేత్రస్థాయిలో మరొక్కసారి విచారణ చేసి పేదలకు న్యాయం చేయాలని కోరారు. పేదల తరపున పోరాటాలు చేస్తున్న నాయకుల మనవిని మన్నించి మున్సిపల్ అధికారులు కూల్చివేసిన గృహాల వారి స్థితిగతులను విచారణ చేసి కూల్చివేసిన గృహాలను పునర్నిర్మాణం చేయడానికి మాట పూర్వకంగా అనుమతులు మంజూరు చేసి నైతికంగా అధికారులు పేదలకు అండగా నిలిచారు. వర్షాకాలంలో ఆ గృహాలకు రాబోయే ముప్పును గమనించి గృహాల వెనుక మట్టికట్టను ఏర్పాటు చేసి వారి సేవా నిరతిని చాటుకున్నారని నాయకులు హర్షించారు. అందుకు పేదల తరపున మున్సిపల్ అధికారులకు అందుకు సహకరించిన అధికార పార్టీ నాయకులకు బహుజన నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కాలనీలో ఇంకా చాలా మంది పేదలు నివాస స్థలాలు లేక ఆ స్థలాలకు పట్టాలు లేక పలు ఇబ్బందులు పడుతున్నట్లు దళిత బహుజన నాయకుల దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే రజక కాలనీలో నివాసయోగ్యమైన స్థలాలకు పట్టాలేని పేదలకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోదా జాన్ పాల్, గుంటూరు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గోదా బాల,బహుజన సమాజ్ పార్టీ నరసరావుపేట పార్లమెంట్ కోఆర్డినేటర్ బంకా రాంబాబు కాబ్లర్,జనం పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు జూలూరి రమేష్,బహుజన నాయకులు కోటి,నవీన్,కాటేపల్లి రమేష్ బాబు,మండాది ప్రభుదాసు,గువ్వల వెంకయ్య,అశోక్, కొజ్జా వెంకటేశ్వర్లు,నాగేశ్వరరావు కుంభా నాగలక్ష్మి,తదితరులు ఉన్నారు.






## రాష్ట్రాలకు త్వరలో మరో 11లక్షల డోసులు

దిల్లీ,మే 27(ప్రజాపాలన ప్రతినిధి ):కరోనా విజృంభిస్తున్న వేళ టీకాల కొరతతో అల్లాడుతున్న రాష్ట్రాలకు మరో మూడు రోజుల్లో మరో 11లక్షలకు పైగా డోసులు పంపిణీ చేయనున్నట్టు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. కేంద్రప్రభుత్వం ఇప్పటివరకు 22,16,11,940 టీకా డోసులను (కేంద్రం ఉచితంగా పంపిణీ చేసినవి.. రాష్ట్రాలు నేరుగా సేకరించినవి) రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాలకు అందుబాటులో ఉంచగా20,17,59,768 టీకాలు (వృథాతో పాటు) వినియోగించినట్టు తెలిపింది. ప్రస్తుతం 1,84,90,522 డోసులు రాష్ట్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని ఒక ప్రకటనలో పేర్కొంది.

# రూమర్స్ కి చెక్ పెట్టిన 'టక్ జగదీష్'..!



నేచురల్ స్టార్ నాని హీరోగా దర్శకుడు శివ నిర్వాణ రూపొందిస్తున్న తాజా చిత్రం "టక్ జగదీష్". షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి - హరీష్ పెద్ది ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాని ఏప్రిల్ 23న విడుదల చేయాలనుకున్నారు. కానీ కోవిడ్ సెకండ్ వేవ్ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఏర్పడిన పరిస్థితుల వల్ల విడుదల వాయిదా వేశారు. అయితే ఉన్నట్టుండి 'టక్ జగదీష్' చిత్రాన్ని డైరెక్ట్ ఓటీటీ రిలీజ్ చేయబోతున్నారని రూమర్స్ వచ్చాయి. 'టక్ జగదీష్' చిత్ర నిర్మాతలు ప్రముఖ ఓటీటీతో డీల్ ని ఫైనలైజ్ చేయడంలో బిజీగా ఉన్నారని.. త్వరలోనే డిజిటల్ రిలీజ్ గురించి అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా మేకర్స్ దీనిపై స్పందిస్తూ అవన్నీ అవాస్తవాలని.. నాని సినిమా థియేటర్లలోనే వస్తుందని క్లారిటీ ఇచ్చారు. "టక్ జగదీష్ సినిమా థియేటర్లలోనే విడుదల అవుతుంది. ఇది థియేటర్ ఎక్సపీరియన్స్ కోసం రూపొందిస్తున్న సినిమా. దయచేసి ఓటీటీ రిలీజ్ అంటూ వచ్చే పుకార్లను నమ్మవద్దు. టక్ జగదీష్ చిత్రాన్ని కుటుంబంతో కలిసి థియేటర్లలో చూసి ఆస్వాదించండి" అని చిత్ర యూనిట్ ప్రకటించారు. దీంతో ఓటీటీ రిలీజ్ పై వస్తున్న వార్తలకు చెక్ పడినట్లయింది. కాగా 'టక్ జగదీష్' సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు - టీజర్ - సాంగ్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి.

## భారీ ధరకు రాధేశ్యామ్ హిందీ థియేట్రికల్ రైట్స్..?

టాలీవుడ్ టు పాన్ ఇండియా స్టార్ గా మారిన డార్లింగ్ ప్రభాస్ సినిమాల గురించి ఫ్యాన్స్ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. అయితే ఈ ఏడాది రాధేశ్యామ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడని దేశవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న రాధేశ్యామ్ సినిమాకు సంబంధించి మరో చిన్న షెడ్యూల్ మిగిలి ఉందట. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో అన్ని పాన్ ఇండియా సినిమాలే ఉండటం విశేషం. అయితే తాజాగా రాధేశ్యామ్ షెడ్యూల్ అనేసరికి ఫ్యాన్స్ అంతా ఇంకా సినిమా పూర్తి కాలేదా అంటూ నిరుత్సాహపడుతున్నారు. ఎందుకంటే కేవలం రిలీజ్ మాత్రమే మిగిలి ఉందని ఫ్యాన్స్ ఎక్సపెక్ట్ చేశారు. కానీ ఇప్పుడు ఇంకా షెడ్యూల్ షూటింగ్ ఉందంటే అంటూ ఆలోచనలో పడ్డారు. ఇదిలా ఉండగా.. రాధేశ్యామ్ మాత్రం పీరియడిక్ లవ్ డ్రామా అనేది తెలిసిన విషయమే. 1970ల కాలంనాటి ఈ సినిమాలో ప్రభాస్ విక్రమాదిత్య పాత్రలో




కనిపించనున్నాడు. ఈ సినిమాలో ప్రభాస్ సరసన పూజాహెగ్డే ప్రేరణ పాత్రలో నటిస్తోంది. అయితే జులై 30న రాధేశ్యామ్ మూవీని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. కానీ ప్రస్తుతం కరోనా పరిస్థితి చూస్తుంటే సినిమా ఇప్పట్లో రిలీజ్ కాదని అర్ధమవుతుంది. ఇప్పటికే కరోనా సెకండ్ వేవ్ కారణంగా అన్ని సినిమాలు వాయిదా పడ్డాయి. అసలే ఏడాదిగా వెయిట్ చేస్తున్నటువంటి రాధేశ్యామ్ ఇంకా వాయిదా పడుతూనే ఉంది. ప్రస్తుతం రాధేశ్యామ్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా చివరిదశలో ఉన్నాయట. ఈ సినిమాను రాధాకృష్ణకుమార్ తెరకెక్కించగా.. యూవి క్రియేషన్స్ బ్యానర్ వారు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అయితే తాజాగా ఈ సినిమా హిందీ థియేట్రికల్ హక్కులకు సంబంధించిన ఓ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఏంటంటే.. రాధేశ్యామ్ హిందీ థియేట్రికల్ రైట్స్ తో పాటు ఓవర్సీస్ డీల్స్ కూడా పూర్తయినట్లు సమాచారం. ప్రస్తుతం ఓటిటి డీల్స్ జరుగుతున్నాయట. టాలీవుడ్ తో పాటు ప్రభాస్ కు బాలీవుడ్ ఇండస్ట్రీలో కూడా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కలిగిన విషయం తెలిసిందే. సాహో సినిమాతో ప్రభాస్ కు మంచి మార్కెట్ ఏర్పడింది. లేటెస్ట్ సమాచారం ప్రకారం.. రాధేశ్యామ్ సినిమా థియేట్రికల్ హక్కులు 110 - 120కోట్లు వరకు ధర పలికినట్లు సినీవర్గాల్లో టాక్ నడుస్తుంది. మరి అసలు విషయం తెలియాలంటే ఇంకొంత కాలం ఆగాల్సిందే. అయితే ప్రస్తుతం రాధేశ్యామ్ తో పాటు సలార్ - ఆదిపురుష్ సినిమాల షూటింగ్స్ లో పాల్గొంటున్నాడు.

## థియేట్రికల్ రిలీజైన 70 - 100 రోజుల తర్వాతే ఓటీటీలోకి..!

దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న "ఆర్.ఆర్.ఆర్" చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు. పలు భారతీయ భాషలతో పాటుగా ఇంగ్లిష్ - పోర్చుగీస్ - కొరియన్ - టర్కిష్ - స్పానిష్ వంటి ఐదు అంతర్జాతీయ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. సినిమా నార్త్ థియేట్రికల్ రైట్స్ తో పాటుగా డిజిటల్ - శాటిలైట్ హక్కుల్ని సొంతం చేసుకున్న పెన్ స్టూడియోస్ సంస్థ దాదాపు పది భాషల మూవీ రైట్స్ ని అమ్మింది. ఆ వివరాలను పెన్ స్టూడియోస్ వారు స్వయంగా వెల్లడించారు. హిందీతో పాటుగా విదేశీ భాషలకి చెందిన డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. తెలుగు తమి




ళం మలయాళం కన్నడ భాషలకి చెందిన డిజిటల్ రైట్స్ జీ5 దక్కించుకుంది. 'ఆర్.ఆర్.ఆర్' హిందీ శాటిలైట్ హక్కులు 'జీ సినిమా' సొంతం చేసుకోగా.. దక్షిణాది భాషల రైట్స్ స్టార్ గ్రూప్ వారు చేజిక్కించుకున్నారు. ఇది ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనే భారీ డీల్ అని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రాన్ని అక్టోబర్ 13న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తే ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం 'ఆర్.ఆర్.ఆర్' సినిమా థియేట్రికల్ రిలీజైన 70 - 100 రోజుల తర్వాత మాత్రమే డిజిటల్ ఫ్లాట్ ఫార్మ్ లో రిలీజ్ చేయాలని ఒప్పందం చేసుకున్నారని తెలుస్తోంది. కాగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ - మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో అలియా భట్ - ఒలివియా మోర్రిస్ హీరోయిన్లు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ - సముద్రఖని ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. 1920 నేపథ్యంలో ఫిక్షనల్ పీరియాడికల్ మూవీగా 'ఆర్.ఆర్.ఆర్' తెరకెక్కితోంది. నిర్మాత డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## కీర్తిది అనాలోచిత నిర్ణయం ఏమీ కాదు

మహానటి చిత్రంతో పాన్ ఇండియా స్టార్ హీరోయిన్ గా కీర్తి సురేష్ గుర్తింపు దక్కించుకుంది. కమర్షియల్ హీరోయిన్ గా వరుస చిత్రాల్లో నటిస్తున్న సమయంలో మహానటి వంటి లేడీ ఓరియంటెడ్ చిత్రం ను కీర్తి ఎందుకు చేస్తుందంటూ విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఇప్పుడు అదే తరహా విమర్శలు కూడా అన్నాత్తే సినిమా విషయంలో కీర్తి సురేష్ ఎదుర్కొంటుంది. సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న అన్నాత్తే సినిమాలో కీర్తి సురేష్ నటిస్తున్న విషయం తెల్సిందే. మొదట రజినీకాంత్ కు జోడీగా కీర్తి సురేష్ నటిస్తుందనే వార్తలు వచ్చాయి. కాని తాజాగా రజినీకాంత్ కు సిస్టర్ గా కీర్తి సురేష్ కనిపించబోతున్నట్లుగా తమిళ ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. స్టార్ హీరోయిన్ గా వరుసగా సినిమాలు చేసుకుంటూ కమర్షియల్



హీరోయిన్ గా దూసుకు పోతున్న ఏ హీరోయిన్ కూడా ఇలా చెల్లి పాత్రలను చేసేందుకు ఆసక్తి చూపించదు. కాని నటనకు ఆస్కారం ఉన్న పాత్రను చేసి నటిగా మంచి గుర్తింపును దక్కించుకోవాలనుకునే కీర్తి సురేష్ ఈ పాత్రను కమిట్ అయ్యిందట. కీర్తి సురేష్ తీసుకున్న నిర్ణయంను కొందరు అనాలోచితం అంటూ విమర్శలు చేస్తున్నారు. కాని ఆమె సన్నిహితులు మాత్రం అన్నాత్తే విడుదల అయిన తర్వాత ఆమెది అనాలోచిత నిర్ణయం కాదని వారే ఒప్పుకుంటారని నమ్మకంగా చెబుతున్నారు. అన్నాత్తేలో కీర్తి సురేష్ చాలా కీలక పాత్రలో కనిపించబోతుంది.. ఆమె నటనకు మంచి మార్కులు పడతాయని కూడా వారు చెబుతున్నారు. కీర్తి సురేష్ ఇటీవలే తెలుగు ప్రేక్షకుల ముందుకు నితిన్ తో కలిసి రంగ్ దే సినిమా తో వచ్చింది. ఇక సూపర్ స్టార్ మహేష్ బాబుకు జోడీగా సర్కారు వారి పాట సినిమాలో కూడా నటిస్తున్న విషయం తెల్సిందే. తమిళంలో మరియు తెలుగులో వరుసగా సినిమాలు చేస్తున్న కీర్తి సురేష్ అన్ని రకాల పాత్రలను చేస్తూ తనకంటూ ఒక మంచి బ్రాండ్ ను క్రియేట్ చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే రజినీకాంత్ కు సిస్టర్ గా కనిపించబోతుంది.




స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహ క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహ క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహ క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహ మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహ సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3.స్నేహ వాణి: స్నేహ క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4.స్నేహ మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహ స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహ టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహ హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రాడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com